ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 28, ఆగస్టు 2026 | 16 పేజీలు



# ప్రేమానురాగాలకు ప్రతీక.. రక్షాబంధన్

## అన్నాచెల్లెళ్ల ప్రేమకు రక్షణ కవచం

చేతికి రాఖీ.. మనసుకు భరోసా!
రాఖీ ముడిలో.. ప్రేమ బంధం!
నేనున్నా" అనే భరోసానే రాఖీ!
రక్తబంధానికి.. రాఖీ బంధం
తోడుఅలకలు ఎన్నున్నా.. అనుబంధం ఒక్కటే!
చిన్ననాటి జ్ఞాపకాలకు.. రాఖీ పండుగ వేదిసోదరి ప్రేమకు.. సోదరుడి రక్షణ వాగ్దానం
రాఖీ కడితే.. బంధం మరింత బలపడాలి రాఖీ పౌర్ణమి..
దారంలో దాగిన ధైర్యం!
నేడే రక్షాబంధన్ - అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక

ఇల్లందు/ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త : రక్షాబంధన్ అన్నా, చెల్లెల్ల అక్కతమ్ముడుల మధ్య విడదీయని ఆత్మీయ సంబంధం... రాఖీ లో ఉన్న రంగురంగుల దారం కాదు అడుగడుగున వారి వ్నెన్నటూ ఉండే రక్షణ కవచం కులమాతాలకతీతంగా ప్రపంచంలోని అన్ని మతాలు కులాలు మధ్య భేదాభిప్రాయాలు లేకుండా జరుపుకునే మహా పండుగ ఈ రాఖీ పండుగ. శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి భారతీయ సంస్కృతిలో ప్రేమ, ఆప్యాయత, అనుబంధం, బాధ్యత, గౌరవానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ రాఖీ పౌర్ణమి. దేశవ్యాప్తంగా రక్షాబంధన్ పేరుతో ఘనంగా జరుపుకునే ఈ వేడుక వేల ఏళ్ల భారతీయ సంప్ర దాయానికి జీవం పోసే ఆధ్యాత్మిక, సామాజిక ఉత్సవం. ఇది కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య రాఖీ కట్టుకునే ఆచారం మాత్రమే కాదు; కుటుంబ బంధాలను బలపరిచే, మహిళ గౌరవాన్ని గుర్తుచేసే, సమాజంలో మానవత్వాన్ని పెంపొందించే గొప్ప సంస్కృతి సందేశం. హిమాలయ పర్వతాల నుంచి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుం చి ఈశాన్య భారతం వరకు భాషలు, ఆచారాలు, సంప్రదాయాలు మారి నా రాఖీ పండుగ సారాంశం మాత్రం ఒక్కటే. ప్రేమతో కట్టిన ఒక చిన్న రక్షాసూత్రం మనుషుల మధ్య విశ్వాసాన్ని, కుటుం బాల్లో ఐక్యతను, సమాజంలో సోదరభావాన్ని బలపరుస్తుంది.

సీఎస్‌లో...





# వైరా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
రోడ్లు, విద్యుత్ దీపాలు, త్రాగునీరు, పారిశుద్ధం, పౌర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలి
పన్నుల వసూళ్లు 100శాతం పూర్తి చేయాలి
పురపాలకం లో స్వంత ఆదాయం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి
వైరా పట్టణ అభివృద్ధి, పారిశుద్ధం, పురపాలక ఆర్థిక స్థితిగతులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

వైరా టౌన్ ఆగస్టు 27 (ప్రభాతవార్త)

16వ పేజీలో...

## భోపాల్ మ్యూజియం తరహాలో
# భద్రాచలం గిరిజన మ్యూజియం

గిరిజన సంస్కృతి, కళా వైభవాన్ని ప్రతిబింబించేలా ఆధునిక హంగులతో తీర్చిదిద్దుతాం
ఐటీడీఏ పీవో బి.రాహుల్

భద్రాచలం, ఆగస్టు 27,( ప్రభాతవార్త) మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లోని ఇందిరా గాంధీ రాష్ట్రీయ మానవ సంగ్రహాలయ నేషనల్ ట్రైబల్ మ్యూజియం తరహాలో భద్రాచలం



16లో...

# తాత్కాలిక మెరిట్ జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ

28 నుంచి 31 వరకు అవకాశం - ఐటీడీఏ పీవో బి.రాహుల్

భద్రాచలం, ఆగస్టు 27(ప్రభాతవార్త) ఖమ్మం రీజియన్ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాల యాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన బోధన సిబ్బంది (పార్ట్‌టైమ్ ఫ్యాకల్టీ) నియామకానికి సంబంధించి తాత్కాలిక మెరిట్ జాబితాలను విడుదల చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సీఎస్‌లో...



సీఎస్‌లో...

## రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో
# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సత్తా

7 బంగారు,6 రజత,7 కాంస్యాలతో మొత్తం 20 పతకాలు కైవసం
జిల్లా అథ్లెట్ల అద్భుత ప్రదర్శనకు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు

# కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటాలు నిర్వహించాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు సుదర్శన్ రావు**

ప్రభాతవార్త ఏటూరునాగారం ఆగస్టు 27:

మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం రైతు సంఘం విస్తృత స్థాయి సమావేశం ఎండిగపూర్ పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు హాజరై ఇటీవల మరణించిన రైతు సంఘం ఆలిండియా ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి సంతాపం తెలిపారు .అనంతరం పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాల నుండి రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ మూడు వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చారని ఈ చట్టానికి వ్యతిరేకంగా రైతులు 385 రోజులు పోరాటం చేసి నల్ల చట్టాలను విరమింప చేయడం జరిగింద న్నారు




.అయినా దొడ్డి దారిన ప్రైవేటు విత్తన చట్టం తెచ్చి విత్తనాలపై రైతులకు కాకుండా కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా చట్టాలు మార్చారని, అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం నూతన వాణిజ్య విధానం పేరుతో అమెరికా, కెనడా, న్యూజిలాండ్ దేశంలోకి విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు బార్ల తలుపులు తెరిచి 52 శాతం వ్యవసాయ రంగం పై ఆధారపడ్డ మన దేశ వ్యవసాయ రంగాన్ని కూలీలను బలి పశువులు చేయడం కోసం చట్టాలు తెచ్చారని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రైతు సంఘం రాష్ట్రంలో అనేక రైతు వ్యతిరేక విధానాల కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 36వ అఖిలభారత మహాసభలు నల్లగొండ జిల్లాలో నవంబర్ 15 నుండి 18 వరకు జరగనున్నాయని ఈ మహాసభల జయప్రదానికి రైతులందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు సూడి కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ వెంకటేశ్వర్లు, తుమ్మల వెంకట్ రెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శి, ఎండి దావూద్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, తీగల ఆదిరెడ్డి.చిట్టెం ఆదినారాయణ. వడకాపురం సారయ్య. ఎండి యాకూబ్.బండారి నరసింహులు. ఎల్పి ముత్యాలు. మంచాల రామారావు.గుండు రామస్వామి పాల్గొన్నారు.

# నరకాన్ని తలపిస్తున్న మంగపేట

**ఏటూరునాగారం జాతీయ రహదారి**

**పుట్టగొడుగుల్లా ఇసుక ర్యాంపులు**

**ప్రాణాలు తీస్తున్న గుంతలు నిద్రపోతున్న అధికారులు**

**కలెక్టర్ స్పందించాలి**

**సామాజిక న్యాయ వేదిక మండల అధ్యక్షుడు తాటి సునీల్ కుమార్**

మంగపేట ఆగస్టు27, ప్రభతవార్త.



మంగపేట నుండి వరంగల్ వెళ్లే జాతీయ రహదారి పరిస్థితి దారుణంగా తయారైంది. రహదారి అడుగడుగునా మరణపు గుంతలతో నరకాన్ని తలపిస్తోంది.మండలంలో పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చిన అక్రమ ఇసుక ర్యాంపులతో రాత్రి పగలు ఎడతెరిపి లేకుండా తిరుగుతున్న వందలాది ఇసుక లారీల వల్ల మంగపేట నుండి ఏటూరునాగారం వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గొయ్యిలు, నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది.ఇసుక అక్రమ రవాణాను, అడ్డుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.ఇసుక లారీల నుండి వసూళ్లకే పరిమితమై రోడ్ల పరిస్థితిని గాలికి వదిలేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. ఈ దుస్థితిపై సామాజిక న్యాయ వేదిక మండల శాఖ అధ్యక్షుడు తాటి సునీల్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ రోడ్డుకు శాపవిమోచనం ఎప్పుడో అని ప్రశ్నించారు. జాతీయ రహదారి దుస్థితిపై జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, ఇసుక ర్యాంపులను నియంత్రించి, రోడ్డు పనులు సత్వరమే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



# పసరలో జనరిక్ మాయం

**వెనుక ప్రైవేట్ మాఫియా హస్తమా..?**

**45 గ్రామాల ప్రజల ప్రాణాలతో చెలగాటం మంత్రి సీతక్క జోక్యం కోసం ఎదురుచూపు...!**

గోవిందరావుపేట ప్రభాతవార్త

తాడ్వాయి, గోవిందరావుపేట మండలాలలో పేదలకు వరంగా నిలిచిన జనరిక్ మెడికల్ షాపును పసర నాగారం నుంచి మాయం చేయడం వెనుక ప్రైవేట్ మెడికల్ షాపు యాజమాన్యాల కుమ్మక్కు ఉందని, ఇందులో స్థానిక ప్రజాప్రతినిధుల హస్తం కూడా ఉందని గ్రామస్తులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు..? సుమారు 10 ఏళ్ల క్రితం పసర నాగారం గ్రామపంచాయతీ కాంప్లెక్స్ లో ప్రభుత్వం జనరిక్ మెడికల్ షాపును ఏర్పాటు చేయడం జరిగింది. సీజనల్



వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలతో పాటు బీపీ, షుగర్, గుండె జబ్బు, థైరాయిడ్, న్యూరో నరాల బలహీనత వంటి దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన నాణ్యమైన మందులు 80!! తక్కువ ధరకే అందుబాటులో ఉండేవి. కానీ అనూహ్యంగా ఆ షాపును తొలగించారు.పసర నాగారం చుట్టుపక్కల దాదాపు 45 గ్రామాలకు ప్రధాన అడ్డా..!ఏజెన్సీ ఆదివాసీ గిరిజన ప్రజలకు ఏ అవసరం వచ్చినా పసరకే రావాలి. జనరిక్ లేకపోవడంతో ప్రైవేటు షాపుల్లో అధిక ధరలు పెట్టి మందులు కొనాల్సి వస్తోంది. చాలా మందులు పసరలో దొరకక వరంగల్, ములుగు వరకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.

**సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి సోమ మల్లారెడ్డి ఫైర్:**

సీపీఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సోమ మల్లారెడ్డి మాట్లాడుతూ,వైద్యం వృత్తి కాస్తా వ్యాపారంగా మారింది. ప్రైవేట్ మెడికల్ షాపుల్లో రోజూ మందులు కొనాల్సిన పరిస్థితి పేదలకు భారంగా మారింది. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో ప్రజలు మంచం పడుతున్నారు. గ్యాస్టిక్ సంబంధి ంచిన, షుగర్, బీపీ, అస్తమ, గుండె, థైరాయిడ్, కిడ్నీ పేషెంట్లు నెలనెలా వేల రూపాయలు ఖర్చు చేయలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ షాపును తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది ప్రైవేట్ మాఫియా కుట్ర. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పసరలో జనరిక్ షాపును పునరుద్ధరించి సామాన్యుడికి అందుబాటులో మందులు అందించాలి. లేనియెడల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాం" అని హెచ్చరించారు.45 గ్రామాల గిరిజన ప్రజల ప్రాణాలను కాపాడేందుకు మంత్రి సీతక్క వెంటనే జోక్యం చేసుకుని జనరిక్ షాపును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# మమద్‌గౌస్‌పల్లిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నాం**

**సర్పంచ్ పసుల కార్తీక్**

మల్లంపల్లి, ప్రభాతవార్త:

ములుగు జిల్లా మల్లంపల్లి మండలం మమద్‌గౌస్‌పల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ పసుల కార్తీక్ గురువారం శ్రీకారం చుట్టారు. గ్రామంలోని రహదారుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గడంతో పాటు, గ్రామంలో రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముంజల కుమార్ స్వామి, ఉపసర్పంచ్ చింతనిప్పుల రఘు, వార్డు సభ్యులు గాజుల సునీత, మంద రవి, కనుకం రవి, రజినీకార్ రెడ్డి, రొట్టె రమేష్, రాజు, రవీందర్, మహేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

**పసర చౌరస్తాలో కిటకిటలాడుతున్న రాఖీ షాపులు..!**

గోవిందరావుపేట ప్రభాతవార్త



అన్నాచెల్లెళ్ల ప్రేమానుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి పండుగ నేడే కావడంతో పసర చౌరస్తా సందడిగా మారింది.రాఖీ పండుగ సందర్భంగా పసర చౌరస్తాలోని దుకాణాలు రంగురంగుల రాఖీలతో, ఆకర్షణీయమైన అలంకరణలతో కళకళలాడుతున్నాయి. రకరకాల డిజైన్లలో, మెరుస్తున్న రాళ్లు, దారాలతో తయారు చేసిన రాఖీలు, చిన్నారుల కోసం ప్రత్యేకంగా కార్టూన్ రాఖీలు దుకాణాల్లో దర్శనమిస్తున్నాయి.పండుగ రోజు కావడంతో చెల్లెళ్లు తమ అన్నల కోసం ఇష్టమైన రాఖీలను కొనుగోలు చేసేందుకు ఉదయం నుంచే షాపుల వద్ద బారులు తీరారు. అటు అన్నలు కూడా చెల్లెళ్లకు ఇచ్చే బహుమతుల కోసం దుకాణాల చుట్టూ తిరుగుతూ కనిపించారు.పసర చుట్టుపక్కల 45 గ్రామాల ప్రజలు రాఖీల కొనుగోలు కోసం పసరకు వస్తుండటంతో చౌరస్తా అంతా కోలాహలంగా మారింది. వ్యాపారులు కూడా రాఖీలకు ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తూ వినియోగదారులను ఆకర్షిస్తున్నారు.అన్న తన చెల్లెలిని జీవితాంతం కాపాడుతానని ఇచ్చే మాటే రాఖీ పండుగలోని గొప్పతనమని...! ఈ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమను మరింత పెంచుతుందని స్థానికులు అంటున్నారు.

# సర్పంచ్ కొండయ్య ఆధ్వర్యంలో వనమహోత్సవం

**-ఎస్ఐఆర్‌పై గ్రామసభ**

మరిపెడ,ఆగస్టు27,ప్రభాతవార్త:



మరిపెడ మండలంలోని నేతావత్/పర్కజాల్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గురువారం వనమహోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భానోత్ కొండయ్య మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజలు బాధ్యతగా వ్యవహరించి మొక్కలను పెంచాలని సూచించారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గ్రామసభ నిర్వహించి ఓటరు జాబితాలో పేర్ల సవరణలు, మార్పులు, చేర్పులపై చర్చించారు. ఓటరు జాబితా సవరణకు గ్రామసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు సర్పంచ్ కొండయ్య తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. వార్డు సభ్యుడు కృష్ణ, అంగన్‌వాడీ టీచర్, బీఎల్‌వో భానోత్ కవిత, సీఏ భానుమూర్తి లాల్, వార్డు సభ్యురాలు, ఆశా వర్కర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# మారెళ్లపాడు ఘనత రేగా కాంతారావుదే

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు27:**

రైతుల భవిష్యత్తు కోసం ఆలోచించిన దూరదృష్టి నాయకత్వానికి మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఒక నిదర్శనమని అశ్వాపురం మండల రైతాంగానికి సాగునీటి కష్టాలు శాశ్వతంగా తొలగించాలనే సంకల్పంతో, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా కృషి చేశారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి అన్నారు.అశ్వాపురం లోని తెలంగాణా భవన్ లో గురువారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సీతారామ ప్రాజెక్టు నుంచి రైతులకు నీరు అందేలా ప్రణాళిక రూపొందించి నిధులు మంజూరు చేయించడంతో పాటు పనులు ప్రారంభమయ్యే వరకు అధికారులపై నిరంతరం ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సహకారంతో సీతారామ పంప్‌హౌస్ నుంచి మారెళ్లపాడు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లేందుకు అవసరమైన కాలువల నిర్మాణానికి నిధులు సమకూరేలా రేగా



కాంతారావు కృషి చేశారని, ఇది కేవలం ఒక కాలువ నిర్మాణం కాదని,రైతు పొలానికి నీరు,రైతు కుటుంబానికి భరోసా, గ్రామాల భవిష్యత్తుకు పునాది అనే ఆలోచనతో రూపొందించిన ప్రణాళిక అన్నారు.మండలంలోని పలు చెరువులకు కూడా ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించేలా ప్రణాళిక రూపొందించడం వల్ల సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి, అశ్వాపురం రైతాంగానికి దీర్ఘకాలిక ప్రయోజనం కలిగే అవకాశం ఏర్పడిందన్నారు. కానీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో ఏం చేస్తోందని,గత ప్రభుత్వం హయాంలో ప్రారంభమైన రైతు ప్రయోజనాల పనులను పూర్తి చేసి రైతులకు పూర్తిస్థాయిలో నీరు అందించాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వానిదేనని,రాజకీయ కక్షలతో పనులను నిర్లక్ష్యం చేయడం సరి కాదని,రైతు ప్రయోజనాలను ముందుపెట్టి మారెళ్లపాడు ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నారు. ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు చరిత్రను మరచిపోరని,రైతు కోసం ఆలోచించి ప్రాజెక్టుకు రూపకల్పన చేయించిన నాయకుడు ఎవరని,నిధుల కోసం ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసిన నాయకుడు ఎవరని, పనులు ప్రారంభించేలా కృషి చేసిన నాయకుడు ఎవరో అనే విషయాలను అశ్వాపురం రైతాంగం తన మదిలో పదిల పరుచుకుంటుందన్నారు. మారెళ్లపాడు ప్రాజెక్టు అంటే కేవలం సాగునీటి ప్రాజెక్టు కాదని,అశ్వాపురం రైతుల భవిష్యత్తుకు భరోసా అని,ఆ భరోసా కోసం పోరాడిన నాయకుడు రేగా కాంతారావు అని మారేళ్లపాడు ప్రాజెక్టు పూర్తికావస్తున్న నేపథ్యంలో ఆలనాటి జ్ఞాపకాలను సూదిరెడ్డి గోపిరెడ్డి గుర్తు చేశారు.

# 29న ముగ్గురు రాష్ట్ర మంత్రులు బి.జి.కొత్తూరుకు రాక

### ఎత్తి పోతల పథకం కెనాల్, హెలిప్యాడ్ ను పరిశీలించిన కలెక్టర్ అంకిత్

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు27:**

అశ్వాపురం మండలంలోని మారెళ్లపాడు ఎత్తి పోతల పథకం ఈనెల 29న శనివారం ప్రారంభించనున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు హాజరుకానున్నారు. సీతారామా ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మించిన మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్,పినపాక



ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లతో కలిసి గురువారం పరిశీలించారు.ముందుగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు భద్రాద్రి జిల్లా చేరుకునే అశ్వాపురం మండలంలోని బీ.జీ కొత్తూరు ప్రాంతంలోని హెలిపాడ్ ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించారు. ఈ ప్రాంతంలో కొనసాగుతున్న పనులపై సలహాలు, సూచనలు అదికారులకు తెలియజేశారు. అదేవిధంగా మంత్రులు ప్రారంభించనున్న సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో మారెళ్లపాడు ఎత్తి పోతల పథకం కెనాల్,గొందిగూడెం జీ.కొత్తూరు పల్లె ప్రకృతి ముందుగల ప్రాంతంలోని సభా స్థలాన్ని పరిశీలించారు.ఈ క్రమంలో అక్కడ కొనసాగుతున్న పనులను త్వరితగదిన పూర్తి చేయాలని అధికారులకు,సిబ్బందికి సూచించారు.పథకం ప్రారంభోత్సవ సందర్భంగా పనులతీరు,మంత్రుల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు. మంత్రుల పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని, ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ వసతులు కల్పించాలని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట నీటిపారుదల శాఖ ఈఈ వెంకటేశ్వరరావు,డీఈ శ్రీనివాస్,వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి మంచినీటి సదుపాయం

**కామేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రం 1 కు మంచినీటి సదుపాయం కల్పించనున్నట్లు ఆ పంచాయతీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ తెలిపారు.అందు కొరకు అవసరమైన పైప్లైన్ పనులను గురువారం నిర్వహించినట్లు తెలిపారు.పనులను త్వరి తగతిన పూర్తిచేసి పిల్లలు, తల్లులు, గర్భిణీలకు, అంగన్వాడీ సిబ్బందికి మంచినీటి సదుపాయం కల్పించి ఆదుకోనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్ర మంలో మిషన్ భగీరథ సిబ్బంది, గ్రామ పంచా యతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పింజరమడుగు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సభ

**కామేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామం లో గురువారం నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ గ్రామ సభలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఇల్లందు నియోజకవర్గ సర్ కో ఆర్డినేటర్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,ఓబీసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు,కామేపల్లి సొసైటీ అధ్యక్షులు,టీపీసీసీ మెంబర్ పుచ్చకాయల వీరభద్రం పాల్గొన్నారు.సర్పంచ్ గుగులోత్ బాషా అధ్యక్షతన బి ఎల్ ఓ, బిఎల్ఏలతో గ్రామ సభ నిర్వహించారు.సభలో పంచాయతీ కార్యదర్శి గోపిక జాబితాలో పేర్లను చదివి వినిపించారు. అభ్యంతరాలను సైతం వివరించారు.ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ వింజం నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ షేక్ ఫతే మహమ్మద్,జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, బి ఎల్ ఎ పుట్టల వెంకటేష్, బి ఎల్ వో గంపల చిలకమ్మ,జిల్లా నాయకులు నల్లమోతు రవి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మొండికుంట లో సర్ గ్రామసభ.



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు27:**

మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు సర్ గ్రామ సభ నిర్వహించడం జరిగింది. సర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత గ్రామపంచాయతీ లోని రెండు బూత్ లలో ఓటర్ల జాబితాను బిఎల్ఓ పాయం లత చదివి వినిపించారు. అందుబాటులో లేని ఓటర్ల జాబితాను కూడా తెలియజేశారు. నిర్దిష్ట గడువులోగా నమోదు కాని ఓటర్లు దరఖాస్తు చేసుకొని నమోదు చేసుకోవాలని, చేర్పులు మార్పులకు దరఖాస్తు స్వీకరిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో యంగలి బిక్షం రెడ్డి,పాటి ప్రకాష్ రెడ్డి,మర్రి మల్లారెడ్డి ముస్కు శ్రీనివాస్ రెడ్డి,కమటం వెంకటేశ్వర రావు,రావిడి శంభారెడ్డి, కొండా బత్తుల ఉపేందర్, కమటం నరేష్, కొప్పుల శ్రీనివాసరెడ్డి, పినికేశి సుధాకర్ రెడ్డి,ఆవుల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## మణుగూరులో యువకుడి దారుణ హత్య





**మణుగూరు,ప్రభాతవార్త, ఆగస్టు 27:**

మణుగూరులో పాత కక్షల నేపథ్యంలో సింహాద్రి శివకుమార్ (28) అనే యువకుడిని కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేసి హత్య చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది.

పోలీసుల వివరాల ప్రకారం... మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్‌కు చెందిన శివకుమార్ హైదరాబాద్‌లో ఇంటీరియర్ డిజైనింగ్ పనులు చేస్తున్నాడు. అతని వద్ద పనిచేసే మణుగూరు సుందరయ్య నగర్‌కు చెందిన సతీష్‌తో ఏర్పడిన వివాదం కారణంగా, ఎంకే గ్యాంగ్ లీడర్ రమాకాంత్ (రమ్మీ) శివకుమార్‌ను బెదిరించాడు. గురువారం ఉదయం శివకుమార్ హైదరాబాద్ నుండి మణుగూరుకు రాగా, రమాకాంత్ ఫోన్ చేసి నేతాజీ గ్రౌండ్‌కు రమ్మని పిలిచాడు.శివకుమార్ తన పొరుగున ఉండే ఉదయ్‌కుమార్‌తో కలిసి అక్కడికి వెళ్లాడు. అప్పటికే ముందస్తు పథకం ప్రకారం అక్కడ వేచి ఉన్న రమాకాంత్, భరత్, సాధిక్, వినయ్, దినేష్, జంపయ్య, ప్రసాద్ తదితరులు వారిపై తీవ్రంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన శివకుమార్‌ను మధ్యాహ్నం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మణుగూరు సీఐ పాటి నాగబాబు తెలిపారు.

## ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ మండల కమిటీ



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27:**

దళితుల అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని ఎంఆర్పీఎస్ , ఎం ఎస్పీ అనుబంధ సంఘాల జిల్లా ఇన్‌చార్జి ములకలపల్లి రవి మాదిగ పిలుపునిచ్చారు. గురువారం మణుగూరు బిసి కార్యాలయంలో మండల ఇన్చార్జి బోయ జగన్నాథం మాదిగతో కలసి ఎంఆర్పీఎస్-ఎంఎస్పీ మండల కమిటీ నిర్మాణ సమావేశం నిర్వహించారు. అణగారిన వర్గాల హక్కులు, రాజ్యాధికార సాధన కోసం సంస్థాగత నిర్మాణాన్ని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేయాలని నాయకులు పేర్కొన్నారు. ఎంఆర్పీఎస్ మణుగూరు మండల అధ్యక్షుడిగా పొడుతూరి కళ్యాణ్ బాబు మాదిగ, అధికార ప్రతినిధిగా కోడిపాక ప్రదీప్ మాదిగతో పాటు పలువురు కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము హుస్సేన్, బోయిల కృష్ణ, ఇసుకల కొండయ్య, చెక్క రమేష్, ధనసలపురి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మ సాగర్ నీళ్లతో మణుగూరును సస్యశ్యామలం చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27:**

మణుగూరు మండలంలోని చెరువులు, కుంటలను సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నీటితో నింపి 2,000 ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందించాలని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య కోరారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. అశ్వాపురం నుండి రేగులగండి చెరువుకు లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, కట్టువాగు ద్వారా మణుగూరు పెద్ద చెరువును నింపడంతో పాటు అన్నారం, కమలాపురం, చిన్నరావిగూడెం, సింగనగూడెం చెరువులకు ప్రాజెక్ట్ నీటిని మళ్లించాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లపై ఈ నెల 29న సీతమ్మ సాగర్ వద్దకు రానున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులకు రైతులతో కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.




# 20ఏళ్ల డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

## రూ.8 లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన

బూర్గంపహాడ్, ప్రభాత వార్త: లక్ష్మీపురం గ్రామంలో సుమారు రెండు దశాబ్దాలుగా ప్రజలను వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించనుంది. లక్ష్మీపురం గ్రామంలోని ఎన్‌హెచ్ రోడ్డు నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు సీసీ డ్రైన్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి శంకుస్థాపన చేశారు. సుమారు రూ.8 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ డ్రైన్ నిర్మాణ పనులతో ఈ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభించనుంది.గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్ల నుంచి వెలువడే మురుగునీరు రోడ్డుపైకి వచ్చి నిలిచిపోయేది. వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. రోడ్డుపై మురుగునీరు నిలిచిపోవడంతో దుర్వాసన, పారిశుద్ధ్య సమస్యలు కూడా తలెత్తేవని



స్థానికులు తెలిపారు.వివాదాలకు కారణమైన డ్రైనేజీ సమద్రైనేజీ నీరు రోడ్డుపై నిలిచిపోవడం గతంలో స్థానిక కుటుంబాల మధ్య వివాదాలకు కూడా దారితీసింది. మురుగునీటి ప్రవాహం, నీరు నిలిచే పరిస్థితులపై కొన్ని కుటుంబాల మధ్య గొడవలు చోటుచేసుకుని, పరస్పరం పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసుకునే పరిస్థితి కూడా ఏర్పడిందని గ్రామస్తులు పేర్కొన్నారు. దీంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని ప్రజలు పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతూ వచ్చారు.సర్పంచ్ చొరవతో నిధుల మంజూరుప్రజల ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం ప్రభుత్వ స్థాయిలో కృషి చేశారు. ఈ క్రమంలో రూ.8 లక్షల నిధులు మంజూరు చేయించి సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. డ్రైన్ నిర్మాణం పూర్తయితే మురుగునీరు రోడ్డుపై నిలిచిపోకుండా సక్రమంగా వెళ్లే అవకాశం ఏర్పడటంతో స్థానికులు ఊరట చెందుతున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా తమను వేధిస్తున్న సమస్యకు పరిష్కారం చూపేందుకు సర్పంచ్ చొరవ తీసుకోవడం అభినందనీయమని అన్నారు. డ్రైన్ నిర్మాణం పూర్తయితే రోడ్డు పరిశుభ్రంగా ఉండటంతో పాటు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకుసర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ సహకారంతో మరిన్ని నిధులు సమకూర్చి గ్రామంలో అభివృద్ధి పనులను చేపడతామని చెప్పారు. గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



ఎమ్మార్పీఎస్ బూర్గంపహాడ్ మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ సూచనల మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రావులపల్లి అనుదీప్ మాదిగ, అధికార ప్రతినిధిగా గద్దల విజయ్ కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా ధారా ప్రతాప్ మాదిగ మిరియాల అంజి మాదిగలతో పాటు 18 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు దేవంగి రమణయ్య మాదిగ మాట్లాడుతూ సెప్టెంబర్ 4వ తేదీన పాల్వంచలో బాబు జగజీవన్ రావు కాంస్య విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నందున ప్రతి ఒక్కరూ డ్రెస్ కోడ్ పాటించి తెల్ల షర్టు నల్ల ప్యాంటు ధరించి హాజరుకావాలని కోరారు. సెప్టెంబర్ 9వ తేదీన వరంగల్లో జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభలకు శిక్షణ తరగతులకు అధిక సంఖ్యలో హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ రావులపల్లి ఈశ్వరయ్య మాదిగ ,మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము పాపయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఇరవెండిలో ఓటర్ల జాబితాపై గ్రామసభ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇరవెండి గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓటర్ల జాబితా పరిశీలన పర్యవేక్షకుడు చంద్రయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ గుండి బాబురావు అధ్యక్షత వహించారు.ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గ్రామసభలో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రజలకు చదివి వినిపించారు.అనుమానాస్పదంగా ఉన్న ఓటర్ల వివరాలు, అసాధారణంగా ఉన్న నమోదు వివరాలు, సంబంధం లేని ప్రాంతాలకు అనుసంధానమైన ఓటర్ల వివరాలను ప్రజల సమక్షంలో పరిశీలించారు.కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకోవాల్సిన వారి దరఖాస్తులతో పాటు, అర్హత లేని పేర్ల తొలగింపు, ఓటర్ల వివరాల్లో మార్పులు, సవరణలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు.ఓటర్ల జాబితాలో మార్పులు, సవరణలు అవసరమైన వారు ఆధార్ లేదా ఇతర గుర్తింపు పత్రాలతో సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఓటర్ల జాబితా పరిశీలన పర్యవేక్షకుడు చంద్రయ్య కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో గ్రామ ప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహంకాళి రామారావు, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా ప్రతిష్ఠాపన ఉత్సవాలు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (ఆగస్టు 27)



లక్ష్మీనగరం గ్రామంలోని శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో గురువారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, నవగ్రహ ప్రతిష్ఠాపన, నాగదేవతల ప్రతిష్ఠాపన, శివలింగ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయిఉదయం నుండే వేద పండితుల మంత్రోచ్ఛారణలతో హోమాలు యజ్ఞాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దాసాంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు ప్రతి ఇంటి నుంచి ఆడపడుచులు నిండుబిందెలతో ధ్వజ స్తంభానికి జలాభిషేకం పసుపు కుంకుమలతో పూజలు చేశారు నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో నవగ్రహాలను నాగదేవతల విగ్రహాలను శివలింగాన్ని వైదికంగా ప్రతిష్ఠించారు మేళ తాళాలతో భక్తి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది భక్తుల జై శ్రీరామ్ జైజైశ్రీరామ్ నినాదాలు చేస్తూ భక్తి భావంతో పులకించిపోయారుఅనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు స్వామివారి కృపకు పాత్రులయ్యారుఈ ఉత్సవాల్లో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు భక్తులు పాల్గొన్నారు.

## డెకరేషన్స్ ఓనర్స్ కమిటీ ఎన్నిక

దుమ్ముగూడెం : ప్రభాతవా(ఆగస్టు 27)



దుమ్ముగూడెం మండలంలోని నడికుడి గ్రామం వద్ద ఉన్న వివిఆర్ ఫంక్షన్ హాల్ లో డీజే అండ్ డెకరేషన్ ఓనర్ల సమావేశం శుక్రవారం జరిగింది ఈ సమావేశంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ కమిటీలో గౌరవ సలహాదారుగా ముక్కెర రాంబాబు అధ్యక్షుడిగా పాయం బాలరాజు ఉపాధ్యక్షులు కుంజ నరసింహారావు ప్రధాన కార్యదర్శిగా సోంది నాగరాజు ,సహాయ కార్యదర్శిగా తోట సాంబశివరావు కోశాధికారిగా వాగే చిన బాబు ప్రచార కార్యకర్త కుంజా కార్తీక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశంలో సీనియర్ సభ్యుడు తెల్లం హరికృష్ణ మాట్లాడుతూ ప్రతి సభ్యుడు అసోసియేషన్లో సభ్యత్వం కలిగి ఉండాలి అలాగే ప్రతి ఒక్క సభ్యుడు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి ఈ వృత్తిలో జరిగే సమస్యలను చర్చిస్తూ మెలకువలను సభ్యులకు తెలిపారు నూతనంగా ఏర్పాటైన కమిటీకి వివి డెకరేషన్ మెటీరియల్స్ లక్ష్మీనగరం పాపు వారు సన్మానించారు ఈ సమావేశంలో డివిజన్ మెంబర్స్ జక్కుల నవీన్ సోడి సమ్మన్న,సభ్యులు కుంజ బాలుకళ్యాణ్ మహేష్ రాజేష్ కౌశిక్ చంటి పవన్ గుణ తదితరులు పాల్గొన్నారు

## కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లపై సమావేశానికి తరలిరండి

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (ఆగస్టు 27)

దుమ్ముగూడెం మండలం ములకపాడు జంక్షన్ లో ఏర్పాటు చేసిన ఆదివాసి ఆరాధ్య దైవం కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ఏర్పాట్లపై చర్చించేందుకు ఈనెల 30వ తేదీన జరిగే సమావేశానికి ఆదివాసి సంఘాలు నాయకులు ఉద్యోగులు తరలిరావాలని ఆదివాసి ఐక్య కార్యాచరణ వేదిక నాయకులు పిలుపునిచ్చారు ములకపాడు లో ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం కమిటీ గౌరవ అధ్యక్షుడు కొమరం దామోదరరావు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రెండు సంవత్సరాల కృషి ఫలితంగా అనేకమంది దాతలు సహృదయంతో ఆర్థిక సహకారంఅందించ డంతో ములకపాడులో కొమరం భీమ్ విగ్రహం ఏర్పాటు చేసుకోగలిగామని తెలిపారు ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలతో భీమ్ విగ్రహ ఆవిష్కరణ అత్యంత వైభవంగా నిర్వహించ వలసి ఉందని దానికి గాను ఆగస్టు 30 వ తేదీన ఉదయం 11 గంటలకు వి వి ఆర్ ఫంక్షన్ హాల్ లో విగ్రహ ఆవిష్కరణ సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి అన్ని ఆదివాసి సంఘాల నాయకులు కమిటీల సభ్యులు ఆదివాసి మేధావులు ఆదివాసి ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆదివాసి కార్మిక విద్యార్థి మహిళా సంఘాల నాయకులు ఆదివాసి రైతులు ఈ సన్నాహక సమావేశానికి హాజరై జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఐక్య కార్యచరణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంజా శ్రీనివాసరావు నాయకులు ముర్రం వీరభద్రం తెల్లం హరికృష్ణ సరియం కోటేశ్వరరావు సోడి తిరపతిరావు కుర్సం రవి మట్టా వెంకట్ తదితరులు పాల్గొన్నారు






# బీసీ మహిళలకు ఉపాధి బాట

## ఉచితంగా ఆటోమేటిక్ కుట్టు మిషన్లు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త:



బీసీ వర్గాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ల' పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా బీసీ సంక్షేమ అధికారి పి. విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్లను వంద శాతం సబ్సిడీపై అందించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని బీసీ కులాలకు చెందిన 18 నుంచి 55 సంవత్సరాల లోపు నిరుద్యోగ మహిళలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, అనాథలకు, టైలరింగ్ శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. దరఖాస్తుదారులు తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలని, కనీసం ఐదో తరగతి ఉత్తీర్ణతతో పాటు ఆధార్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. 2023-24లో బీసీ కుల వృత్తుల స్వయం ఉపాధి పథకం కింద ఆర్థిక లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కారన్నారు. అర్హులైన మహిళలు సెప్టెంబర్ 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. "ఆన్‌లైన్ దరఖాస్తు వెబ్‌సైట్" ద్వారా దరఖాస్తు చేసుకుని, సంబంధిత ధ్రువపత్రాలతో గ్రామీణ ప్రాంతాల వారు ఎంపీడీవోలకు, పట్టణ ప్రాంతాల వారు మున్సిపల్ కమిషనర్లకు దరఖాస్తులు సమర్పించాలని విజయలక్ష్మి కోరారు.

# పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

చంద్రుగొండ ప్రభాత వార్త



చంద్రుగొండ మండలంలోని అయ్యన్నపాలెం గ్రామంలో ఉన్న సెయింట్ జోసఫ్ ప్రవేట్ పాఠశాలలో సిస్టర్.... లత ప్రిన్సిపల్...... ఆధ్వర్యంలో ముందుగానే రక్షాబంధన్ వేడుకలు విద్యార్థిని విద్యార్థులు గురువారం ఘనంగా జరుపుకున్నారు విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలు కట్టి అన్న చెల్లెల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లతా మాట్లాడుతూ పండుగలు మన సాంస్కృతి సంప్రదాయాలను ప్రతీక అన్నారు ప్రతి పండగ యొక్క గొప్పతనాన్ని విద్యార్థిని విద్యార్థులు తెలుసుకోవాలన్నారు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వృక్షాల అనుబంధానికి ప్రతికగా వృక్ష రక్షాబంధన్

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 27,ప్రభాతవార్త:



వృక్ష రక్షా బంధన్ కార్యక్రమాన్ని విద్యార్థులుతో ఉపాధ్యాయులు గురువారం నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో రావి వృక్షానికి ఆకులు పువ్వులతో సహజ సిద్ధంగా తయారు చేసిన రాఖీని విద్యార్థినీ విద్యార్థులు కట్టారు. పాఠశాల ఏకో క్లబ్ నేషనల్ గ్రీన్ కోర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ ను ఉద్దేశించి. ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ సోదరీమణులకు రక్షణగా సోదరులు నిలుస్తారనే భావప్రతీకగా రక్షాబంధన్ పండుగ జరుపుకుంటున్నట్లు... ప్రకృతిలోని పచ్చని వృక్షాలను సంరక్షించాలనే... సంకల్ప భావంతో రక్షణ బంధంలా... వృక్ష రక్షాబంధన్ కార్యక్రమాన్ని ప్రతి ఏటా పాఠశాల్లో నిర్వహించడం జరుగుతోందని. ఎంఈఓ ఆనంద్ కుమార్ విశ్లేషించారు. పాఠశాల ఇంచార్జి సునందరెడ్డి, ఎకో క్లబ్ ఇంచార్జి మొత్కూరి పద్మ, ఉపధ్యాయులు బాబురావు, వెంకటేశ్వరరావు, వసంత, మోతిలాల్, జయరాం, ప్రసాద్, పాఠశాల సిబ్బంది నాగేశ్వరరావు, శిరీష, ఖాసీం, విద్యార్థులు ఉన్నారు.

# పాల్వంచ మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

పాల్వంచ,ఆగస్టు 27,ప్రభాత వార్త :




ఖమ్మంకు చెందిన గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పాల్వంచ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్,పలకలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి పాల్వంచ మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) శ్రీ రామ్మూర్తి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు తన చేతుల మీదుగా విద్యా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ రామ్మూర్తి మాట్లాడుతూ,పేద మరియు అవసరమైన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం గ్రేస్ సర్వీస్ సొసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.సమాజ సేవా దృక్పథంతో సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో కెటీపీఎస్ 'ఎ'కాలనీ, వెంగళరావు నగర్,ప్రశాంత్ నగర్, పాండురంగాపురం, సూరారం,వై.పి. తండా, శాంతి కాలనీ,బి.టి.కాలనీ, గట్టాయి గూడెం, సీతారాంపట్నం, కొమ్ముగూడెం, కరకవాగు, వీపూరు, జగన్నాథ పురం, బస్టాండ్,సంజయ్ నగర్, గుడిపాడు, పి.యానంబైలు, యానంబైలు, రాజుపురం ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రేస్ సర్వీస్ సొసైటీ అందిస్తున్న సహకారాన్ని పలువురు అభినందించారు.

# ములకలపల్లిలో ఓటర్ల ముసాయిదా జాబితాపై ప్రత్యేక గ్రామసభ

ములకలపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ములకలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన గ్రామసభకు ఈఆర్ఓ , అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు ముసాయిదా ఓటర్ల జాబితాను గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. ఓటర్ల జాబితాలోని ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓటర్ల వివరాలను పరిశీలించి సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఓటర్ల జాబితాలో ఉన్న వ్యత్యాసాలకు సంబంధించిన అనామలీస్, నోమ్యాపింగ్ జాబితాలను కూడా అధికారులు వివరించారు.అర్హులైన వారు కొత్తగా ఓటరు నమోదుకు ఫారం6, ఓటరు పేర్ల తొలగింపునకు ఫారం7, పేరు, చిరునామా తదితర వివరాల్లో సవరణలు, మార్పుల కోసం ఫారం8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై ప్రజలు పరిశీలించి తమ అభ్యంతరాలు, సూచనలు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ తహసీల్దార్ శ్రీమతి స్వాతి బిందు, ఆర్ఐ,బూత్ లెవెల్ సూపర్‌వైజర్ రాంబాబు, బిఎల్ ఓలు,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ బాలురు గురుకులంలో స్పాటు అడ్మిషన్లు

## ప్రిన్సిపాల్ బాలరాజు

## ఆగస్టు 29న కౌన్సిలింగు ఐదవ తరగతి నుండి 9వ తరగతి

## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీలు

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 27,ప్రభాతవార్త:



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులంలో బాలురు విద్యాభ్యాసంకు... ప్రవేశాల తక్షణ మార్గదర్శక ప్రక్రియకు(స్పాటు కౌన్సిలింగు) దరఖాస్తులు చేసుకోవాలని. అన్నపురెడ్డిపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల(బాలురు)కళాశాల ప్రిన్సిపాల్ టి బాలరాజు కోరారు. కలెక్టర్ అంకిత్ ఆదేశాలతో గురుకులంలో ఐదవ తరగతి నుండి తోమ్మిదో తరగతి. ఇంటర్మీడియటు మొదటి!!!సంవత్సరం తరగతిలో ఖాళీల భర్తీకి పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు సిఓఈ)లో...ఆగస్టు 29 న స్పాటు కౌన్సిలింగు నిర్వహించబడుతుందని తెలియజేశారు. విద్యార్థులు విద్యార్హత, కుల, ఆదాయ ధ్రువీకరణ, ఆధారు కార్డు,4 పాస్పోర్టు సైజు ఫోటోలు, సంబంధిత పత్రాలతో విద్యార్థులు తల్లిదండ్రులతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ

## - దరఖాస్తులకు ఆహ్వానం

పాల్వంచ,ఆగస్టు 27,ప్రభాత వార్త:




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ నియామక పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు శుభవార్త.జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) శ్రీ రోహిత్ రాజ్,ఐపీఎస్ సూచనల మేరకు,త్వరలో జరగనున్న పోలీస్ నియామకాల్లో కానిస్టేబుల్ మరియు సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఉచిత శిక్షణతో పాటు ఉచిత వసతి సౌకర్యం కల్పించనున్నట్లు పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ టి.నాగరాజు తెలిపారు.ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనుకునే అభ్యర్థులు దరఖాస్తు పత్రాన్ని పూర్తిగా నింపి,ఆధార్ కార్డు,ఇంటర్మీడియట్ సర్టిఫికేట్,డిగ్రీ సర్టిఫికేట్ జిరాక్స్ ప్రతులను జతచేసి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని సూచించారు.అభ్యర్థులకు సెప్టెంబర్ 6వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి పోలీస్ పోటీ పరీక్షలకు అవసరమైన ప్రత్యేక శిక్షణతో పాటు ఉచిత నివాస సౌకర్యం కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు.పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాన్ని సాధించేందుకు ముందుకు రావాలని సబ్ ఇన్‌స్పెక్టర్ టి.నాగరాజు విజ్ఞప్తి చేశారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ

## కరకవాగులో అఖిల్ నందన్ జ్ఞాపకార్థం

## ఉచిత కంటి వైద్య శిబిరం

పాల్వంచ,ఆగస్టు 27,ప్రభాత వార్త:

పాల్వంచ పట్టణంలోని 34వ డివిజన్ పరిధి కరకవాగు గ్రామంలో 34వ డివిజన్ కార్పొరేటర్ భట్టు విజయలక్ష్మి లక్ష్మణ్ నాయక్ చిన్న కుమారుడు అఖిల్ నందన్ జ్ఞాపకార్థం శుక్రవారం (ఆగస్టు 28) ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ,కరకవాగులో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలు అందజేయనున్నారు.అలాగే కంటి శస్త్రచికిత్స అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు కూడా నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అఖిల్ నందన్ జ్ఞాపకాలను సేవా కార్యక్రమం ద్వారా చిరస్థాయిగా నిలుపుదల చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు భట్టు విజయలక్ష్మి లక్ష్మణ్ నాయక్ తెలిపారు.కరకవాగు గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,అవసరమైన వారికి ఈ సమాచారాన్ని చేరవేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాన్ని 34వ డివిజన్ కార్పొరేటర్ భట్టు విజయలక్ష్మి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో,భట్టు చేతన్ బృందం నిర్వహిస్తోంది.

## ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలి: సీపీ సునీల్‌దత్

ముదిగొండ, ప్రభాతవార్త:

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ సిబ్బందికి సూచించారు. ముదిగొండ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం సీఐ మురళిని కేసుల నమోదు, పెండింగ్ కేసులు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ సునీల్ దత్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ముదిగొండ పోలీస్ సిబ్బంది పనితీరు బాగుందని అభినందించారు. ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలని







సూచించారు. డయల్ కాల్స్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని, సైబర్ మోసాలకు గురైన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల నమోదు, ఎఫ్ఐఆర్ కాపీల అందజేత, పెండింగ్ కేసుల స్థితిగతులను పరిశీలించిన సీపీ వాటి నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, లాకప్‌లు, రికార్డు రూమ్‌తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్న తీరును అభినందించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సీపీ సునీల్ దత్ సూచించారు. ఈ తనిఖీలో ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ మురళి, ఎస్ఐ హరితతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## మున్నేరు నుంచి ఇసుక తరలిస్తున్న 17 ట్రాక్టర్లు సీజ్.



ముదిగొండ ప్రభాతవార్త:

మున్నేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలపై ముదిగొండ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇన్స్పెక్టర్ మురళి ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 17 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి, డ్రైవర్లు, ఓనర్లతో కలిపి 24 మందిపై కేసులు నమోదు చేశారు. ఉదయం 5 గంటల సమయంలో మున్నేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 12 ట్రాక్టర్లను వీవీ కిస్టాపురం సమీపంలో ముదిగొండ ఎస్సై హరిత తన సిబ్బందితో కలిసి పట్టుకుని సీజ్ చేశారు. అనంతరం ఉదయం 7 గంటల సమయంలో లక్ష్మీపురం సమీపంలో మరో 5 ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్లు పెదమండవ, గంధసిరి గ్రామాలకు చెందినవిగా పోలీసులు గుర్తించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ఎస్సై హరితతో పాటు పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, శ్రీను, వెంకట్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# భూభారతి, 22ఏ, సమగ్ర రీసర్వే చేపట్టాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్

కొత్తగూడెం, ఆగస్టు 27 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని భూభారతి, 22ఏ, సమగ్ర రీసర్వే చేసేందుకు నిర్దేశించిన అంశాల పై గురువారం రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ వీ.సీ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ.డీ.ఓ.సీ లోని వీ.సీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్... భూభారతి డాటా ఆధారంగా ఎక్కడైనా 22 ఎ ఎక్స్ టెంట్ లో తేడాలు వస్తే వాటిని భూభారతి పోర్టల్ లోనే పరిష్కరించాలని సూచించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల్లో 22ఏ కింద నమోదు అయినట్లు ఉంటే వాటిని గుర్తించి



నిర్ణీత ప్రొఫార్మాలో మండల తాహసిల్దార్ ల నుంచి సేకరించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేషన్ సిస్టం అమలు చేయాలని తెలియజేశారు. ఎస్. ఆర్. ఓ లో వచ్చిన ఫిర్యాదులను ఏరోజుకారోజు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంచుకొని ఆ



గ్రామంలో సమగ్రంగా భూ రీసర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని వాటి సత్ఫలితాలు ఆధారంగా అన్ని గ్రామాల్లో రీసర్వే చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పట్ల అప్రమత్తంగా ఉండండి: కరుణాకర్‌రెడ్డి



తల్లాడ ఆగస్టు 27 ప్రభాతవార్త

ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా లేని వారు నమోదు చేసుకోవాలని తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు గురువారం గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అధ్యక్షతన సర్ కొత్త ఓటర్ల జాబితాను విడుదల చేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాబితాను గ్రామ సభలో చదివి వినిపించడం జరుగుతుందని ఓటు మిస్ అయితే తిరిగి నమోదు చేయించుకోవాలని అభ్యంతరాలు ఉంటే 7 ద్వారా తొలగించడానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు బిఎల్వోలు, బిఎల్ఏ సూపర్వైజర్లు వాటిని నివృత్తి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆర్ శ్రీహరి కృష్ణ సీనియర్ అసిస్టెంట్ మధుకర్ రెడ్డి జిపిఓ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ఓట్లు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత బి ఎల్ ఓ ల దే

## డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్

తల్లాడ ఆగస్టు 27 ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల సమగ్ర సర్వే అనంతరం ప్రతి ఒక్కరు ఓటును పరిశీలించుకోవాలని డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, విజ్ఞప్తి చేశారు గురువారం పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మీరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించి సూచనలు చేశారు ఈ ప్రక్రియలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో అర్హులైన ఒక ఓటు కూడా మిస్ కాకుండా చూడాల్సి న బాధ్యత బిఎల్‌ఏలదేనని గుర్తు చేశారు అనంతరం మల్లారం గ్రామంలో ఓటర్ల జాబితాను





పరిశీలించిన అనంతరం అక్కడ బి ఎల్ ఎల్ తో మాట్లాడి ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు ఓటర్ల జాబితా పై అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ ను మండల అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మీరెడ్డిని సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ ఎరి కృష్ణారావు ఏరి నరసింహారావు దాసరి శ్రీనివాసరావు సన్మానించారు ఈ కార్యక్రమంలో గోవిందు శ్రీనివాసరావు తుమ్మలపల్లి రమేష్ రాయల రాము తాళ్ల జోసెఫ్ పునాటి పిచ్చయ్య రాఘవ కోసూరు వెంకటేశ్వర్లు కొత్తపల్లి విజయ్ పాల్గొన్నారు అనంతరం డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ టి సి సి అధ్యక్షుడిగా ఎన్నికైన నారపో గు ప్రసాదును సన్మానించారు

## ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు

నడిగూడెం, ఆగస్టు 27, ప్రభాతవార్త:

శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల లో వృక్షానికి రాఖీ కట్టి ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రకృతి రక్షణకు చక్కని సందేశాన్ని అందించారు. రాఖీ పండుగ సోదరసోదరీల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. అదే స్ఫూర్తితో విద్యార్థులు చెట్లను తమ సోదరులుగా భావించి రాఖీలు కట్టారు. చెట్లు మనకు ఆక్సిజన్, నీడ, పండ్లు, ఔషధాలు అందిస్తున్నట్టు తెలిపారు. వృక్షాలు పర్యావరణ సమతుల్యతను కాపాడ టంలో కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను సంరక్షిం చాలని ఉపాధ్యాయులు సూచించారు. చెట్లను నరకకుండా, మొక్కల ను నాటి వాటిని పెంచాలని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతను పెంపొందించుకోవాలని కోరుకున్నారు.

# ఆరోపణలు అర్ధరహితం

నడిగూడెం, ఆగస్టు 27, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ నాయకులు మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి దంపతులపై చేసిన వ్యాఖ్యలను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివ ఖండిం చా ౦ ౧ . నల్గొండ జిల్లా జల ప్రదాతగా అపర భగీరథుడుగా బీడు వారిన భూములకు మహర్దశ కల్పించి ప్రజల దహార్తిని తీర్చుతున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి పై పదేపదే మల్లయ్య యాదవ్ చేస్తున్న చౌకబారు విమర్శలను ఖండించారు. వేలకోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు రాష్ట్రంలో ప్రతి ఇంటికి సన్న బియ్యం రోడ్లు విద్య వైద్య లాంటి మౌలిక సదుపాయాలతో రాష్ట్రంలోనే కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలను అగ్రగామిగా నిలబెడుతున్న వారిపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలి అని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఉత్తం పద్మావతి ఉత్తంకుమార్ రెడ్డి జీవితం సువర్ణ అక్షరాలతో లిఖించదగిన అధ్యాయం అని అన్నారు.

వార్త



# ప్రేమానురాగాలకు ప్రతీక..
# రక్షాబంధన్

**కుల,మతాలకు అతీతంగా జరిగే మహా పండుగ**

**రాఖి పండుగ సోదర సోదరీమణుల మధ్య విడదీయలేని ఆత్మీయ సంబంధం**

ఇల్లందు/ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త : రక్షాబంధన్ ఆడపడుచులకు ఆయుధం వంటిది, అన్నా, చెల్లెల్ల అక్కతమ్ముడుల మధ్య విడదీయని ఆత్మీయ సంబంధం... రాఖీ లో ఉన్న రంగురంగుల దారం కాదు అడుగడుగున వారి వెన్నంటూ ఉండే రక్షణ కవచం కులమాతాలకతీతంగా ప్రపంచంలోని అన్ని మతాలు కులాలు మధ్య భేదాభిప్రాయాలు లేకుండా జరుపుకునే మహా పండుగ ఈ రాఖీ పండుగ. శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి భారతీయ సంస్కృతిలో ప్రేమ, ఆప్యాయత, అనుబంధం, బాధ్యత, గౌరవానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ రాఖీ పౌర్ణమి. దేశవ్యాప్తంగా రక్షాబంధన్ పేరుతో ఘనంగా జరుపుకునే ఈ వేడుక వేల ఏళ్ల భారతీయ సంప్రదాయానికి జీవం పోసే ఆధ్యాత్మిక, సామాజిక ఉత్సవం. ఇది కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య రాఖీ కట్టుకునే ఆచారం మాత్రమే కాదు; కుటుంబ బంధాలను బలపరిచే, మహిళ గౌరవాన్ని గుర్తుచేసే, సమాజంలో మానవత్వాన్ని పెంపొందించే గొప్ప సంస్కృతి సందేశం. హిమాలయ పర్వతాల నుంచి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుంచి ఈశాన్య భారతం వరకు భాషలు, ఆచారాలు, సంప్రదాయాలు మారినా రాఖీ పండుగ సారాంశం మాత్రం ఒక్కటే. ప్రేమతో కట్టిన ఒక చిన్న రక్షాసూత్రం మనుషుల మధ్య విశ్వాసాన్ని, కుటుంబాల్లో ఐక్యతను, సమాజంలో సోదరభావాన్ని బలపరుస్తుంది.



### రాఖీ.. ఒక దారం కాదు, జీవితాంతం నిలిచే బాధ్యత

చెల్లెలు అన్న చేతికి కట్టే రాఖీ సాధారణ దారం కాదు. చిన్ననాటి జ్ఞాపకాలు, త్యాగాలు, ఆప్యాయత, పరస్పర నమ్మకం, జీవితాంతం ఒకరికి ఒకరు అండగా నిలవాలనే సంకల్పానికి అది ప్రతీక. హారతి ఇచ్చి, తిలకం దిద్ది, రాఖీ కడుతూ చెల్లెలు అన్న సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కోరుకుంటుంది. అన్న ఆమె జీవితంలో ఎలాంటి కష్టం వచ్చినా తోడుగా ఉంటాననే భరోసా ఇస్తాడు.నేటి సమాజంలో ఈ బంధానికి మరింత విస్తృతమైన అర్థం ఉంది. రక్షణ అంటే మహిళను నియంత్రించడం కాదు; ఆమె ఆత్మగౌరవాన్ని గౌరవించడం, నిర్ణయాలకు విలువ ఇవ్వడం, విద్య, ఉద్యోగం, స్వావలంబనలో అండగా నిలవడం. నిజమైన రక్షాబంధన్ అనేది స్వేచ్ఛను గౌరవించే బాధ్యత.

### పురాణాలు, చరిత్ర చెబుతున్న రాఖీ విశిష్టత

రాఖీ పండుగకు భారతీయ పురాణాలు, చరిత్రలో విశేష ప్రాధాన్యం ఉంది. మహాభారతంలో ద్రౌపది శ్రీకృష్ణుడి చేతికి వస్త్రపు ముక్క కట్టిన సంఘటనను రక్షాబంధన్‌కు ప్రతీకగా భావిస్తారు. ఆమె గౌరవాన్ని కాపాడిన శ్రీకృష్ణుడు రక్షణకు, విశ్వాసానికి నిదర్శనంగా నిలిచాడు.అలాగే రాజపుత్రాణి కర్ణావతి మొఘల్ చక్రవర్తి హుమాయూన్‌కు రాఖీ పంపిన చారిత్రక సంఘటన సోదరభావానికి ప్రతీకగా చెప్పబడుతుంది. ఈ కథలన్నీ చెప్పే సందేశం ఒక్కటే ,రక్త సంబంధం కంటే విశ్వాసం, గౌరవం, బాధ్యతతో ఏర్పడిన బంధం మరింత గొప్పది.

### మహిళ గౌరవమే రాఖీ పండుగ అసలు సందేశం

ఈ పండుగ భారతదేశంలోని ప్రతి మహిళకు ధైర్యాన్ని, ప్రతి కుటుంబానికి బాధ్యతను గుర్తు చేస్తుంది. ఆడపిల్ల కుటుంబానికి భారమేమీ కాదు; కుటుంబానికి బలం, సమాజానికి వెలుగు. ఒక మహిళ చదువుకుంటే కుటుంబం ఎదుగుతుంది. ఒక మహిళ ఆత్మవిశ్వాసంతో నిలబడితే సమాజం అభివృద్ధి చెందుతుంది.రాఖీ సందర్భంగా ప్రతి ఇంట్లో ఒక సంకల్పం అవసరం బాలికల విద్యకు అడ్డంకులు లేకూడదు, బాల్య వివాహాలు జరగకూడదు, వరకట్నానికి తావు ఉండకూడదు, మహిళలపై హింసను సహించకూడదు. మహిళల భద్రత, గౌరవం, సమాన అవకాశాలు ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలి.

### కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ఐక్యతకు ప్రతీక

రాఖీ పండుగకు కులం లేదు, మతం లేదు, ప్రాంతం లేదు. ప్రేమ, మానవత్వం, పరస్పర గౌరవం ఉన్న ప్రతి చోట ఈ పండుగకు స్థానం ఉంది. అందుకే దేశంలోని అనేక ప్రాంతాల్లో స్నేహితులు, గురువులు, సైనికులు, సామాజిక సేవకులకు కూడా రాఖీలు కట్టి గౌరవం తెలియజేస్తారు.సరిహద్దుల్లో దేశాన్ని కాపాడుతున్న జవాన్లకు మహిళలు రాఖీలు పంపడం భారతీయ ఐక్యతకు గొప్ప నిదర్శనం. అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, దివ్యాంగ కేంద్రాలు, సేవా సంస్థల్లో రాఖీ వేడుకలు నిర్వహించడం ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికీ ప్రేమను పంచే సంప్రదాయం పెరుగుతోంది.



### ప్రతి శాఖకు రాఖీ చెప్పే బాధ్యత

రాఖీ పండుగలోని విలువలు సమాజంలోని ప్రతి రంగానికి మార్గదర్శకాలు. పోలీసు శాఖ మహిళలకు భద్రత కల్పించాలి. విద్యాశాఖ ప్రతి బాలికకు సమాన విద్యా అవకాశాలు అందించాలి. వైద్యశాఖ మహిళల ఆరోగ్యం, ప్రసూతి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ప్రభుత్వ శాఖలు మహిళా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలి. సైనికులు, అగ్నిమాపక సిబ్బంది, ప్రజాసేవకులు ప్రజల రక్షణలో తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి.ప్రతి ఉద్యోగికి ఈ పండుగ ఒక సందేశం ఇస్తుంది విధి నిర్వహణ కూడా సమాజానికి కట్టే రక్షాసూత్రమే.

### తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయ సంప్రదాయం

తెలంగాణలో రాఖీ పండుగకు ప్రత్యేకమైన కుటుంబ అనుబంధం ఉంది. పెళ్లయిన కుమార్తెలు పుట్టింటికి చేరి అన్నలకు రాఖీ కడతారు. అమ్మ చేతి వంటలు, కుటుంబ సభ్యుల కలయిక, చిన్ననాటి జ్ఞాపకాలు ప్రతి ఇంటిని భావోద్వేగాలతో నింపుతాయి.గ్రామాల్లో పిండి వంటల సందడి, పట్టణాల్లో దూర ప్రాంతాల నుంచి వచ్చే అన్నాచెల్లెళ్ల కలయిక ఈ పండుగకు మరింత అందాన్ని తెస్తుంది. దూరంగా ఉన్నవారు పోస్టు, కొరియర్, వీడియో కాల్స్ ద్వారా రాఖీ పంచుకున్నా అనుబంధం మాత్రం అలాగే నిలుస్తుంది.

### నేటి యువతకు రాఖీ పిలుపు

సాంకేతిక యుగంలో కుటుంబాలకు సమయం తగ్గుతోంది. చిన్న అపార్థాలతో బంధాలు దూరమవుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో రాఖీ పౌర్ణమి మనసులను మళ్లీ కలిపే పండుగగా మారాలి. ప్రేమను వ్యక్తం చేయడం, క్షమించడం, పెద్దలను గౌరవించడం, కుటుంబంతో సమయం గడపడం ఈ రోజుతో ప్రారంభం కావాలి.మహిళలను అవమానించే వ్యాఖ్యలు, ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ బుల్లీయింగ్ వంటి వాటికి వ్యతిరేకంగా యువత నిలబడాలి. ప్రతి మహిళ భద్రతను సమాజ బాధ్యతగా భావించాలి.

### పర్యావరణానికి కూడా రక్షాసూత్రం

రాఖీ పండుగ ప్రకృతి పరిరక్షణకు కూడా సందేశం ఇస్తుంది. ప్లాస్టిక్ రాఖీలకు బదులుగా పత్తి, జ్యూట్, సహజ పదార్థాలతో తయారైన పర్యావరణహిత రాఖీలను ఉపయోగించాలి. ఒక రాఖీతో పాటు ఒక మొక్క నాటడం ద్వారా ప్రకృతిని కాపాడే బాధ్యతను కూడా గుర్తు చేసుకోవాలి.స్థానిక మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలు తయారు చేసే రాఖీలను కొనుగోలు చేయడం ద్వారా వారి ఉపాధికి తోడ్పడవచ్చు.

### సమాజానికి రాఖీ చెప్పే శాశ్వత సందేశం

రాఖీ పౌర్ణమి కేవలం పండుగ కాదు.. కుటుంబాన్ని కలిపే ప్రేమ, మహిళ గౌరవాన్ని నిలబెట్టే బాధ్యత, సమాజాన్ని ఏకం చేసే మానవత్వం, దేశాన్ని బలపరిచే సోదరభావానికి ప్రతీక. ప్రతి ఇంట్లో ఆడపిల్ల నవ్వు సురక్షితంగా ఉండాలి. ప్రతి మహిళ గౌరవంగా జీవించే సమాజ నిర్మాణమే రాఖీ పండుగ అసలు లక్ష్యం.ఈ రాఖీ సందర్భంగా కుల, మత, ప్రాంత భేదాలను పక్కనపెట్టి ప్రేమ, పరస్పర గౌరవం, సమానత్వం, బాధ్యతతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి కుటుంబం సంకల్పం చేయాల్సిన సమయం రాఖీ చేతికి కట్టే దారం మాత్రమే కాదు.. భారతీయ సంస్కృతి ప్రతి హృదయానికి కట్టే ప్రేమ, బాధ్యత, గౌరవం, మానవత్వం అనే శాశ్వత రక్షాసూత్రం

---



**నాలుగు చీటింగ్ కేసులు.. రూ.2.22 కోట్లకు పైగా ఆరోపణలు**

**అరెస్టుతో ముగియని వ్యవహారం..**

**బెయిల్‌పై ఉత్కం పాత కేసులపైనా దృష్టి సారిస్తున్న పోలీసులు?**

# మద్యం మాఫియాలో..
# గణేశుడిదే హవా!

## వైన్‌షాపుల భాగస్వామ్యం పేరుతో కోట్ల వసూళ్లు?

కొత్తగూడెం క్రైమ్, ప్రభాతవార్త

లిక్కర్ మాఫియాను సైతం శాసించే స్థాయికి గణేశుడు ఎదిగాడు... తన కనుసన్నల్లోనే అన్ని జరిగే లా తన సామ్రాజ్యాన్ని స్థాపించుకున్నాడు. దీనికి ప్రముఖుల అండదండలు కూడా తోడు కావడంతో ఇక తన దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగింది. వేలు కాదు లక్షలు కాదు... కోట్లలోనే లావాదేవీలు జరు పుతూ తన మార్క్ చూపించుకుంటున్నారు. ఇల్లందులో వైన్‌షాపుల భాగస్వామ్యం, వ్యాపార పెట్టుబడుల పేరుతో భారీ మొత్తాలు వసూలు చేశారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఒకే వ్యక్తిపై అశ్వారావుపేట, ఇల్లందు పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన నాలుగు కేసుల్లో ఫిర్యాదుదారులు పేర్కొన్న మొత్తాలు కలిపి రూ.2.22 కోట్లకు పైగా ఉండటం ఇప్పుడు చర్చనీయాం శంగా మారింది. వరుస ఫిర్యాదులు, కేసుల నమోదు, అరెస్టు, రిమాండ్ పరిణామాలతో ఈ వ్యవహారంపై పోలీసుల దర్యాప్తు మరింత కీలకంగా మారింది.

### 61 శాతం వాటా.. రూ.60 లక్షల ఒప్పందం?

పోలీస్ రికార్డుల ప్రకారం నమోదైన ఓ కేసులో ఇల్లందులోని ఓ వైన్‌షాపులో 61 శాతం వాటాను రూ.60 లక్షలకు ఇస్తానని ఒప్పందం చేసుకున్నట్లు ఫిర్యాదుదారు ఆరోపించారు. నగదు తీసుకున్న తర్వాత ఎక్సైజ్‌శాఖ రికార్డుల్లో భాగస్వామ్యానికి సంబంధించిన మార్పులు చేయలేదని, అనంతరం సదరు వ్యక్తి అందుబాటులో లేకుండా పోయారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### రూ.68 లక్షలు.. మరో కేసులో రూ.90 లక్షలు

అశ్వారావుపేట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన మరో కేసులో మణుగూరు మండలంలోని వైన్ షాపులో భాగస్వామ్యం కల్పిస్తానని చెప్పి రూ.68 లక్షలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మరో ఫిర్యాదులో ఇల్లు, ఎల్ఐసీ పాలసీ పత్రాలను తాకట్టు పెట్టించి సుమారు రూ.90 లక్షల వరకు తీసుకున్నట్లు ఆరోపించారు. ఇక ఇల్లందు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన మరో కేసులో వివి ధ వ్యాపారాల్లో భాగస్వామ్యం పేరుతో రూ.4.42 లక్షలకుపైగా తీసుకున్నట్లు ఫిర్యాదు నమోదైంది.

### నాలుగు కేసులు.. ఒకే తరహా ఆరోపణలు

వేర్వేరు వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదుల్లో వ్యాపార భాగస్వామ్యం, వైన్‌షాపుల్లో వాటాలు, భారీ మొత్తాల నగదు లావాదేవీలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. దీంతో అసలు ఎన్ని లావా దేవీలు జరిగాయి? ఎంతమంది నుంచి డబ్బులు తీసుకున్నారు? వాటికి సంబంధించిన ఒప్పందాలు, చెక్కులు, ఆస్తి పత్రాలు, ఎక్సైజ్ రి కార్డులు ఏమి చెబుతున్నాయి? అనే అంశా లపైదర్యాప్తులో స్పష్టత రావాల్సి ఉంది.



### అరెస్టు.. రిమాండ్‌తో మరింత ఆసక్తి

ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని పోలీసులు అరె స్టు చేసి రిమాండ్‌కు తరలించి నట్లు సమాచారం. పోలీస్ ఉన్నతాధికారుల పర్య వేక్షణలో కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తు తం న్యాయ స్థాన పరిధిలో ఉన్న ఈ వ్యవహారంలో ఈ నెల 31న బెయిల్ పిటిషన్ విచార ణకు రానున్నట్లు సమా చారం. బెయి ల్ అనంతరం సైతం గతంలో నమోదైన కేసులు, పెండిం గ్‌లో ఉన్న ఫిర్యాదులు, సం బంధిత ఆర్థిక లావాదేవీలపై పోలీ సులు దృష్టి సారించే అవకాశం ఉం దనే చర్చ జరుగుతోంది. అవసరమైతే ఆయా కేసు ల్లో చట్టపరమైన ప్రక్రి యనుకొనసాగించేఅవకాశంఉందనిపోలీసువర్గాలనుంచిసమాచారం అందుతోంది.

### పాత కేసులపైనా ఆరా?

ఇప్పటికే నమోదైన నాలుగు కేసులతో పాటు ఇదే తరహాలో మరెవరైనా ఫిర్యాదులు చేశా రా? గతంలో జరిగిన లావాదేవీలకు సంబంధించి ఏమైనా కేసులు లేదా ఫిర్యాదులు పెండి ంగ్‌లో ఉన్నాయా? అనే కోణంలోనూ పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ కొత్త ఆధారాలు లేదా ఇతర కేసుల్లో సంబంధిత వ్యక్తి ప్రమేయం వెలుగులోకి వస్తే, ఆయా కేసుల ప్రకారం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

### దర్యాప్తులో తేలాల్సిన అసలు నిజాలు

అయితే ఇప్పటివరకు వెలుగులోకి వచ్చినవి ఫిర్యాదుదారులు చేసిన ఆరోపణలు, వాటి ఆధా రంగా నమోదైన కేసుల వివరాలు మాత్రమే. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి నేరం చేసినట్లు న్యాయస్థానంలో తుది నిర్ధారణ కాలేదు. నగదు లావాదేవీలు, ఒప్పం దాలు, చెక్కులు, ఆస్తి పత్రాలు, వైన్‌షాపు భాగస్వా మ్యానికి సంబంధించిన రికార్డులను పోలీసులు పరిశీలించిన అనంతరం అసలు వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది. రూ.2.22 కోట్లకు పైగా ఆరోపణలు.. నాలుగు కేసులు.. అరెస్టు.. రిమాండ్.. ముందున్న బెయిల్ విచారణ.. పాత లావాదేవీలపై పోలీసుల ఆరా... ఇల్లందులో ఈ వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దర్యాప్తు ఏ దిశగా సాగుతుంది? మరిన్ని అంశాలు వెలుగులోకి వస్తాయా? అన్నదానిపై ఆసక్తి నెలకొంది.

---

# రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సత్తా

**7 బంగారు,6 రజత,7 కాంస్యాలతో మొత్తం 20 పతకాలు కైవసం**

**జిల్లా అథ్లెట్ల అద్భుత ప్రదర్శనకు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు**

**పలు విభాగాల్లో మెరిసిన పాల్వంచ, చర్ల,భద్రాచలం,కొత్తగూడెం అథ్లెట్లు**

**విజేతలను అభినందించిన జిల్లా క్రీడల అధికారి,రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు.**




పాల్వంచ ,ఆగస్టు 27,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 20 పతకాలు సాధించారు.వీటిలో 7 బంగారు,6 రజత,7 కాంస్య పతకాలు ఉన్నాయని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. మహీధర్ తెలిపారు.చర్లకు చెందిన ఎం.శ్రీవిద్య దొర 80 మీటర్ల హర్డిల్స్,లాంగ్ జంప్ విభాగాల్లో రెండు బంగారు పతకాలు గెలుచుకోగా, కరకగూడెంకు చెందిన శ్రీతేజ హెప్టాథ్లాన్‌లో బంగారు పతకం సాధించారు.కొత్తగూడెంకు చెందిన సీహెచ్.వేదశ్రీ షాట్‌పుట్‌లో బంగారు పతకం,భద్రాచలంకు చెందిన ఎస్‌కే.అమిన్ జావెలిన్‌లో బంగారు,షాట్‌పుట్‌లో రజత పతకాలు గెలుచుకున్నారు. బి.పృథ్వీక్ జావెలిన్‌లో బంగారు పతకం సాధించగా,పాల్వంచకు చెందిన ఆర్.అభినవ్ నాయక్ హైజంప్‌లో బంగారు, డెకాథ్లాన్‌లో రజత పతకం సాధించారు.అలాగే 4!!100 మీటర్ల రిలేలో అభినవ్, వినయ్,విఘ్నేష్,వరుణ్‌ల బృందం బంగారు పతకం కైవసం చేసుకుంది. సిద్ధి వినయ్ హైజంప్‌లో రజత,ట్రిపుల్ జంప్‌లో కాంస్య పతకాలు,పాల్వంచకు చెందిన ఎం.నాగేశ్వరి 5000 మీటర్ల పరుగులో రజత పతకం,బి.సౌమ్య జావెలిన్‌లో రజత పతకం,కాచనపల్లికి చెందిన ఈ.సమీరా ట్రయాథ్లాన్‌లో కాంస్య పతకం,దమ్మపేటకు చెందిన ఎం.కావ్య హైజంప్‌లో రజత పతకం సాధించారు. పాల్వంచకు చెందిన ఎం.దివ్య లాంగ్ జంప్‌లో కాంస్య పతకం, కొత్తగూడెంకు చెందిన కే.ఆనంద్ కిడ్స్ జావెలిన్‌లో కాంస్య పతకం,జి.కుమార్ డిస్కస్ త్రోలో కాంస్య పతకం,వి.పల్లవి షాట్‌పుట్‌లో కాంస్య పతకం,ఎం.విఘ్నేష్ 800 మీటర్ల పరుగులో కాంస్య పతకం గెలుచుకున్నారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి,రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. సారంగపాణి విజేతలను అభినందించారు.అలాగే అథ్లెటిక్స్ కోచ్‌లు పి.నాగేందర్,ఎం.నాగరాజు మల్లికార్జున్,జన్ను గిరి ప్రసాద్ కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు.

---

# ఉపాధ్యాయులు.. ఉద్యోగుల మధ్య క్రీడా పోటీలు

**జాతీయ క్రీడా దినోత్సవం-2026 సందర్భంగా పోటీలు**

**డివిజన్ స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులకు జిల్లా స్థాయి పోటీలు**



భద్రాచలం, ఆగస్టు 27,(ప్రభాతవార్త):

జాతీయ క్రీడా దినోత్సవం-2026, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ప్రత్యేక క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు.స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించిన క్రీడా ఎంపికల్లో ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులకు గురువారం డివిజన్ స్థాయి ఎంపికలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. భద్రాచలం డివిజన్‌లోని ఏహెచ్‌ఎస్ ఉప్పుసాక, దమ్మపేట డివిజన్‌లోని ఏహెచ్‌ఎస్ కమలాపురం, ఇల్లందు డివిజన్‌లోని ఏహెచ్‌ఎస్ బుజ్జాయిగూడెం, ఖమ్మం డివిజన్‌లోని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఈ పోటీలు నిర్వహించారు.వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, క్యారమ్స్, చెస్, షాట్‌పుట్, 60 మీటర్ల పరుగు, క్రికెట్ తదితర క్రీడల్లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, క్యారమ్స్, చెస్, షాట్‌పుట్, 60 మీటర్ల పరుగులో పురుషులు, మహిళలకు పోటీలు నిర్వహించగా.. టెన్నికాయిట్ మహిళలకు, క్రికెట్ పురుషులకు నిర్వహించారు. గిరిజన సంక్షేమ గురుకుల, ఏకలవ్య గురుకుల పాఠశాలల నుంచి కూడా క్రీడా కారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. డివిజన్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని పీఓ తెలిపారు. ప్రతి ఈవెంట్ నుంచి రెండు జట్లను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. కిన్నెరసానిలో జిల్లా స్థాయి పోటీలుఈ నెల 29, 30 తేదీల్లో కిన్నెరసాని ప్రభుత్వ గిరిజన సంక్షేమ మోడల్ క్రీడా పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు బి.రాహుల్ తెలిపారు. డివిజన్ స్థాయిలో ఎంపికైన ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆగస్టు 29న ఉదయం 9 గంటలకు కిన్నెరసాని క్రీడా ప్రాంగణంలో తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని సూచించారు.జిల్లా స్థాయికి ఎంపికైన ప్రతి క్రీడాకారుడు నిర్ణీత సమయానికి హాజరై, సంబంధిత పీడీ, పీఈటీలు, క్రీడల నిర్వాహకులకు సహకరించాలని పీఓ కోరారు. క్రీడల ద్వారా ఉద్యోగుల్లో ఉత్సాహం, ఆరోగ్య స్పృహ, స్నేహభావం పెంపొం దించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని అధికారులు తెలిపారు.

---




# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమం

పాల్వంచ,ఆగస్టు 27,ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖేలో ఇండియా సం వాద్ - మై భారత్, నేషనల్ స్పోర్ట్స్ డే-2026 కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగాన్ని విద్యార్థులు,అధ్యాపకులు ఆన్‌లైన్ ద్వారా వీక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి, ఎన్ఎస్ ఎస్ జిల్లా కన్వీనర్ డా.వేముల కామేశ్వరరావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ పొట్లపూవు శ్రీనివాసరావు, అధ్యా పకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వి.వంశీ, ఎం. విక్రాంత్‌తో పాటు ఖేలో ఇండి యా ఆర్చరీ కోచ్ టి.కళ్యా ణ్‌ను ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ మాట్లాడుతూ యు వత క్రీడల్లో మరింతగా రాణించి, భారతదేశం ఒలిం పిక్స్‌తో పాటు అంతర్జాతీయ పోటీల్లో మరిన్ని పతకాలు సాధించేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనం తరం'నషా ముక్త్ యువ-వికసిత్ భారత్ సంకల్ప్ అభియా న్'ప్రతిజ్ఞను డా.వేముల కామేశ్వరరావు చేయించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించ బడినందుకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు,సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి: సంజయ్ రెడ్డి.

**పినపాక, ప్రభాత వార్త, ఆగష్టు 27.**

యువత రాజకీయాలలోకి రావాలని ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ కార్యదర్శి కాలసాని సంజయ్ రెడ్డి పిలుపునిచ్చారు.ఇ బయ్యారం క్రాస్‌రోడ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన గురువారం కార్యకర్తలు, నాయకులతో సమావేశమై కాలసాని సంజయ్ రెడ్డి మాట్లాడుతూ దేశం, రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. యువత రాజకీయాలపై అవగాహన పెంచుకుని ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు రావాలని సూచించారు. రాజకీయాల్లో యువతకు మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ యువతను ప్రోత్సహిస్తూ వారికి




నాయకత్వ అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంతో పాటు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో యువత ముందుండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు,ప్రజా సంక్షేమ విధానాలను గ్రామస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువజన కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.పార్టీ కార్యక్రమాల్లో యువతను మరింతగా భాగస్వామ్యం చేస్తామని, అంకితభావంతో పనిచేసే యువ నాయకులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. యువతను రాజకీయంగా చైతన్యవంతులను చేసి గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు.అనంతరం పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు కాలసాని సంజయ్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గోడిశాల రామనాథం, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ రమేష్,దిశా కమిటీ మండల అధ్యక్షులు మద్దెల సమ్మయ్య, ఉప్పాక ఉప సర్పంచ్ రామ్మోహన్, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి,చిట్టిమల్ల సతీష్ చారి, కొండేరు సంపత్,యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# 29న మంత్రుల పర్యటనను జయప్రదం చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27:**

అశ్వాపురం మండలం సీతారామ ప్రాజెక్ట్ నుండి మారేళ్ళపాడు ఎత్తిపోతల పథకం ద్వారా తుమ్మల చెరువుకు నీటి సరఫరా కార్యక్రమాన్ని ఈ నెల 29న మంత్రులు ప్రారంభించనున్నట్లు మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్ తెలిపారు. మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. అశ్వాపురం మండల రైతాంగానికి వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు కురం రవి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలామూరి రాజు, నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, కలబోయినా మాధవరావు, బోనగిరి శివ సైదులు, బానోత్ లక్ష్మణ్, కూరపాటి సౌజన్య, బర్ల శ్వేతన్, కూచుపూడి బాబు, గుండ్ల వెంకటేశ్వర్లు, సిరపు గణేష్ రెడ్డి, బొజ్జ త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనను విజయవంతం చెయ్యండి.



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు27;**

ఎన్నో ఏళ్లుగా నిలిచిన మండల రైతుల చిరకాల వాంఛ గా ఉన్న మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయై ఆగస్టు 29 న తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు ల చేతుల మీదుగా ప్రారంభం కానున్న సందర్భంగా మండల రైతాంగం,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు,విద్యార్థి మహిళా కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి రమేష్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, ఉసా అనిల్,ఆవుల రవి,వేములపల్లి రమేష్, విజయ్ పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్‌ల విలీనాన్ని పునఃపరిశీలించాలి

**మణుగూరు, ప్రభాత వార్త, ఆగస్టు27:**

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలో ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల విలీన ప్రతిపాదనను ప్రభుత్వం పునఃపరిశీలించాలని తెలంగాణ పాలిటెక్నిక్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీ -జేఏసీ ) కో-చైర్మన్ జి. ఉదయ్ భాస్కర్ విజ్ఞప్తి చేశారు. పాలిటెక్నిక్‌లకు ఏఐసీటీఈ ఆమోదం, ఎస్ బీ టీఈటీ అనుబంధం, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, రిజర్వేషన్లు యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ప్రభుత్వ హోదా, సీనియారిటీ, పెన్షన్ ప్రయోజనాలకు విలీనం వల్ల ఎలాంటి నష్టం జరగకూడదని, ఆస్తులు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని స్పష్టం చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని కేవలం స్కిల్ డెవలప్‌మెంట్, ప్లేస్‌మెంట్ భాగస్వామిగా మాత్రమే ఉపయోగించుకోవాలని, పాలిటెక్నిక్‌లను విలీనం చేయకుండా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమణమూర్తి, నాయకులు వినీల్ కళ్యాణ్, తెల్లం శ్రీనివాస్, ఎం. లక్ష్మణ్, జి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ పోరాట ఫలితమే సీతారామ ప్రాజెక్టు

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు27**

:సిపిఎం పార్టీ పోరాట ఫలితమే సీతారామ ప్రాజెక్టు అని,నాటి దుమ్ముగూడెం ప్రాజెక్టు నేడు సీతారామ ప్రాజెక్టు గా రూపుదిద్దుకొందని సిపిఎం పార్టీ అశ్వాపురం మండల నాయకులు దండి రాములు అన్నారు. అశ్వాపురంలోని సిఐటియు కార్యాలయంలో గురువారం వారు మాట్లాడుతూ 2004లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణం కోరుతూ ఆనాడు తమ్మినేని వీరభద్రం పాదయాత్ర ద్వారా దుమ్ముగూడెం దగ్గర ప్రాజెక్టు కట్టి దాని ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉందని పాదయాత్ర ద్వారా అప్పుడు ఉన్న ప్రభుత్వం కళ్ళు తెరిపించడంతో ఆనాడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో 2005 రాజీవ్ సాగర్ అనే పేరుతో దుమ్ముగూడెం దగ్గర శంకుస్థాపన చేయడం జరిగిందని,రెండు జిల్లాలకు నీళ్లు ఇవ్వటానికి ఆనాడు ఎలకలగూడెం దగ్గర పంప్ హౌస్ ఏర్పాటు చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇచ్చేఆలోచనతో ఆరోజు ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి తొమ్మిది వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.



అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనివార్య కారణాలవల్ల చనిపోవడంతో ఆ ప్రాజెక్టు ఆగిపోయిందని,తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు పేరుతో మళ్లీ రీ డిజైన్ చేసి బిజీ కొత్తూరు దగ్గర పంప్ హౌస్ ఏర్పాటుచేసి సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అయినా బిఆర్ఎస్ ప్రభుత్వం అయినా మేము అంటే మేము అని పోటీ పడటం కాదని,ఆనాడు సిపిఎం పార్టీ దుమ్ముగూడెం ప్రాజెక్టు కోరుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా పాదయాత్ర చేయటం వల్లనే ఈరోజు సీతారామ ప్రాజెక్టుగా నిర్మించడం జరిగిందన్నారు.




## దివ్యాంగులైన పిల్లలకు ఆటల పోటీలు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27:**

మణుగూరులో గురువారం దివ్యాంగులైన పిల్లలకు ఉత్సాహభరితంగా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి స్వర్ణ జ్యోతి గారు హాజరై మాట్లాడారు. పిల్లల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పీలు నాగశ్రీ, శ్యామ్ నాయక్, స్పెషల్ ఎడ్యుకేటర్ ప్రణీత్ కుమార్, కేర్ గివర్ సుజాతతో పాటు విద్యార్థులతల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27:**



అశ్వాపురం మండలంలో తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఈ నెల 29న మారెళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క)ల చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.సీతారామ ప్రాజెక్టుకు అనుబంధంగా నిర్మించిన ఈ పథకం ద్వారా లెఫ్ట్, రైట్ కెనాళ్ల కింద మొత్తం సుమారు 24,415 ఎకరాలకు సాగునీరు అందనుందని, అశ్వాపురం మండలంలోని 24 గ్రామపంచాయతీల పరిధిలోని 68 గ్రామాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు. 29న జరిగే ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకోవాలి.



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 27:**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై బిఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ భద్రాద్రి జిల్లా చైర్మన్ గద్దల రమేష్ తీవ్రంగా ఖండించారు.ఇప్పటికైనా పరుష పదజాలంతో దూషించడం, తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోకపోతే రేగా కాంతారావుకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఆయన గురువారం మణుగూరులోని కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ... ఓ మహిళ చేసిన ఆరోపణలు, నమోదైన కేసులకు భయపడి 25 రోజులుగా నియోజకవర్గానికి దూరంగా ఉండి, తిరిగి వచ్చాక ర్యాలీలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాక్షేత్రంలో గెలిచి, నియోజకవర్గ అభివృద్ధికి శ్రమిస్తున్న పాయం వెంకటేశ్వర్లుపై ఇష్టానుసారంగా మాట్లాడటం రేగా రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని మండిపడ్డారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాడీ రాంబాబు, శ్రీను, అనిల్ కుమార్, రవి, స్వేతన్, ఇందు కుమార్, ప్రసాద్, పుష్పరాజ్, సదాశివ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్‌లో ప్రజా సమస్యలపై దిశానిర్దేశం



**ఇల్లందు, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

ఇల్లందు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అధికారులను ఆదేశించారు. సమావేశంలో వార్డుల అభివృద్ధి, ప్రజల భద్రత, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. అనంతరం మున్సిపాలిటీ 6వ వార్డులో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి పచ్చదనం పెంపుదలకు ప్రజలను చైతన్యపరిచారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో 16వ వార్డు కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి తమ వార్డులో నెలకొన్న ప్రధాన సమస్యలను వినతిపత్రం ద్వారా సభ దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలంలో విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించడం, ప్రమాదకరంగా మారిన చెట్లను గుర్తించి తొలగించడం, కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టడం, వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. ఈ అంశాలపై స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ముప్పు కలిగించే సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన చర్యలు చేపట్టి వార్డు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో కౌన్సిలర్ రేఖ-కమల్ కోరి ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అత్యవసరమని, ప్రతి కుటుంబం ఒక మొక్క నాటి దానిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. వనమహోత్సవాన్ని ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమంలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సందీప్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.




## ఓటు హక్కును కాపాడుకునేందుకు సరైన పత్రాలు అందించాలి

**చిట్యాల రూరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త**

:ఓటరు జాబితా రెండో దశ ప్రక్రియలో నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని, సరైన ధ్రువపత్రాలను బూత్ లెవెల్ అధికారులకు అందజేసి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని బీఎల్ఏల ఇన్‌చార్జ్ పల్లపు బుద్ధుడు కోరారు. గురువారం చిట్యాల మండలం ఉరుమడ్ల, తాళ్లవెల్లంల గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయా గ్రామ సర్పంచులు సాగర్ల భానుశ్రీ భిక్షం, జోగు సురేష్ లతో కలిసి ఆయన పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. రెండో దశ ప్రక్రియలో నోటీసులు అందుకున్న వారు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రెసిడెన్షియల్ సర్టిఫికెట్, విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు తదితర సరైన పత్రాలను జతచేసి సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ నిర్ణీత సమయంలో అవసరమైన పత్రాలను సమర్పించాలని కోరారు. బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పరస్పరం సహకరించుకుని చిట్యాల మండలంలో 100 శాతం అర్హులైన ఓటర్ల నమోదు జరిగేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం

## పచ్చదనం పరిరక్షణే ప్రతి ఒక్కరి బాధ్యత: ఎమ్మెల్యే

**ఇల్లందు, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

ఇల్లందు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 16వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అధికారులను ఆదేశించారు. అదే రోజు 6వ వార్డులో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. సమావేశంలో 16వ వార్డు కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న నాలుగు ప్రధాన సమస్యలను



వినతిపత్రం ద్వారా కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించడం, ప్రమాదకర చెట్లను గుర్తించి తొలగించడం, కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకోవడం, వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కౌన్సిలర్ కోరారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య వెంటనే సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి సమస్యను ప్రాధాన్యంతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపాలిటీ 6వ వార్డులో కౌన్సిలర్ రేఖ-కమల్ కోరి ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెరిగితేనే ఆరోగ్యకరమైన సమాజం, స్వచ్ఛమైన వాతావరణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సందీప్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పట్టణ, మండల నాయకులు, ఎస్సీ సెల్ ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**చిట్యాల రూరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త**

:చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శాంతకుమారి ఆధ్వర్యంలో గురువారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని చాటుకున్నారు. రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా నిలుస్తుందని, విద్యార్థులంతా సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించి, పరస్పర గౌరవం, ప్రేమ, ఆప్యాయతతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావాలంటీర్ రజిత, అంగన్‌వాడీ భాగ్యమ్మ, పాల్గొన్నారు.

# మల్లారంలో వైభవంగా బొడ్రాయి మహోత్సవం

**కట్టంగూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త**





మండలంలోని మల్లారం గ్రామంలో బొడ్రాయి పండుగ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. పండుగ సందర్భంగా గ్రామంలో మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను సిద్ధం చేసుకుని, నెత్తిన ఎత్తుకుని గ్రామ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులు గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బొడ్రాయి, బోనాల పండుగలు నిదర్శనం. గ్రామ దేవతల అనుగ్రహంతో మల్లారం గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి గ్రామం పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించాను" అని తెలిపారు. ఊరిలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడానికి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ హోదాల్లోని నాయకులు, మహిళలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ గౌడ్, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహాగౌడ్, మల్లారం సర్పంచ్ పెద్ది నాగమణి మల్లేష్ గౌడ్, మండల పార్టీ నాయకులు వడ్డే సైదిరెడ్డి, దాసరి సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**చిట్యాల రూరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త :**

ముసాయిదా ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు ఉండేలా ప్రజలు తమ వివరాలను పరిశీలించుకోవాలని పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం, వెంబావి సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకన్న కోరారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, వెంబావి గ్రామాల్లో వారి అధ్యక్షతన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు ముసాయిదా జాబితాలోని ఓటర్ల పేర్లు, అనుమానాస్పద ఓటర్ల వివరాలు, మ్యాపింగ్ కాని వివరాలు, మ్యాపింగ్‌లో వ్యత్యాసాలకు సంబంధించి వచ్చిన నోటీసులపై ప్రజలకు వివరించారు. అర్హులైన వారు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6, అనర్హులైన వారి పేర్లపై అభ్యంతరాలకు ఫారం-7, ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన యువత కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రజలు అవసరమైన పత్రాలను అధికారులకు అందజేసి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన

**కేతేపల్లి, ప్రభాతవార్త, ఆగస్టు 27,**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని వ్యవసాయ అధికారి పురుషోత్తం సూచించారు. కేతేపల్లి మండలం కొండికిందిగూడెం గ్రామంలో సర్పంచ్ కల్లు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన రైతులకు ఎల్‌నినో, ప్రత్యామ్నాయ పంటల సాగుపై మాట్లాడుతూ వర్షాభావం కొనసాగితే భూగర్భ జలమట్టాలు తగ్గి బోర్లలో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా కందులు వంటి పప్పుధాన్యాలతో పాటు కూర గాయలు, ఆకుకూరలను సాగు చేసి తక్కువ నీటితో లాభాలు పొందాలని సూచించారు.

## మండలంలో డిజిటల్ క్రాప్ట్ సర్వే

దమ్మపేట రూరల్ ఆగస్టు 27 ప్రభాతవార్త :



మండలంలో డిజిటల్ సర్వే క్రాప్ట్ ఈనెల 20వ తేదీ నుండి మొదలైందని రైతులు తమ సమీపంలోని ఏఈఓ ని సంప్రదించి డి సీ ఎస్ సర్వే పూర్తి అయ్యేలాగా జాగ్రత్త తీసుకోవాలని ఏవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఎల్ నినో నేపథ్యంలో రైతులు మినుము, పెసర, కంది, మొక్కజొన్న, వేరుశనగ, కూరగాయలు సాగు చేసి తప్పనిసరిగా క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సర్వే ద్వారా రైతులు పేరు, రైతు గుర్తింపు వివరాలు, భూమి, సర్వేనెంబర్, భూమి గుర్తింపు, విస్తీర్ణం, జిపిఎస్ ద్వారా ఆధారిత భౌగోళిక సమాచారం జియో ట్యాగ్ ద్వారా నమోదు చేయటం జరుగుతుందన్నారు. డిజిటల్ ప్యాకింగ్ ద్వారా రైతులకు ప్రభుత్వ వ్యవసాయ పథకాల ప్రయోజనాలు వాస్తవ సాగు ఆధారంగా అందించే అవకాశం పెరుగుతుందన్నారు. పంట సాగుకు సంబంధించి డిజిటల్ కార్డు ఏర్పడుతుందని పంట బీమా సహాయ చర్యల్లో పారదర్శకత కలుగుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వినోద్ కుమార్, అను బాబు, సర్వే వాలంటీర్లు, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు రవికుమార్ పాల్గొన్నారు.

## పెండింగ్ డిమాండ్లపై ఉద్యోగుల మహాధర్నా

### 6 డీఏలు వెంటనే విడుదల చేయాలి..

### రూ.10 వేల కోట్ల బకాయిలు చెల్లించాలి నగదు రహిత ఆరోగ్య పథకం అమలు చేయాలి

కొత్తగూడెం, ఆగస్టు 27 ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) ఆధ్వర్యంలో పాల్వంచ ధర్నా చౌక్‌లో నిర్వహించిన మహాధర్నా హోరెత్తింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ అమరనేని రామారావు, కన్వీనర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి ఆర్థిక, సేవా, ఆరోగ్య భద్రతకు సంబంధించిన సమస్యలు పెండింగ్‌లో ఉండటం ఆందోళనకరమన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రెండో వేతన సవరణ కమిషన్ నివేదికను తెప్పించుకుని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలు, వివిధ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. నెలకు సుమారు రూ.2 వేల కోట్ల చొప్పున పేరుకుపోతున్న బకాయిలు ప్రస్తుతం రూ.10 వేల కోట్లకు చేరుకున్నాయని వారు పేర్కొన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరేలా నూతన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఎన్ఈహెచ్ఎస్)ను నగదు రహిత విధానంలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ధర్నా అనంతరం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు భారీ నిరసన ర్యాలీగా తరలివెళ్లి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఈ వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రభుత్వానికి పంపించాలని కోరారు. కార్యక్రమంలో టీజీఈజేఏసీ జిల్లా నాయకులు భార్గవ్ చైతన్య, పి. నర్సయ్య, ఎం. వెంకటేశ్వర్లు, వెంకటరమణ, బి. రవి, భగవాన్‌రెడ్డి, ఎం. రాజేష్, దినేష్, ఈజీఆర్ వెస్లీ, కృష్ణ ప్రసాద్, టి. సుశీల, హరిలాల్, రాములు, లక్ష్మణ్ నాయక్, వి. శ్రీనివాస్, దుర్గయ్య, టి. శ్రీనివాసరెడ్డి, జమలా రెడ్డి, బందు వెంకటేశ్వరరావు, సతీష్ కుమార్, అజ్మీరా రామ్ రవి, అశోక్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత పోలీస్ కోచింగ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జీనత్ కుమార్

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 27:



మండలంలోని నిరుద్యోగ యువత ఉచిత పోలీస్ ఉద్యోగ కోచింగ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జీనత్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలోని ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుని నిరుద్యోగ యువత కోసం నిర్వహిస్తున్న ఉచిత సెమీ రెసిడెన్షియల్ పోలీస్ కోచింగ్ కార్యక్రమాన్ని అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు రాత పరీక్షతో పాటు ఫిజికల్ టెస్ట్‌కు అవసరమైన శిక్షణను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఉచిత క్లాస్‌రూమ్ కోచింగ్, ఫిజికల్ ట్రైనింగ్, స్టడీ మెటీరియల్, మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు ప్రతి ఆదివారం పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ ఉద్యోగాలను ఆశిస్తున్న అర్హులైన నిరుద్యోగ యువత 31వ తేదీలోగా జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లో తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. 6వ తేదీన స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి కోచింగ్‌కు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న ప్రతి యువకుడు, యువతి ఈ ఉచిత కోచింగ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి, శారీరకంగా కూడా సిద్ధమై ఉద్యోగం సాధించాలని కోరారు.

## ఐఎన్టియుసి నాయకులతో స్ట్రక్చర్ కమిటీ మీటింగ్

రుద్రంపూర్, ఆగస్టు 27 ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ ఆఫీస్ నందు జి.ఎం సిహెచ్ వెంకటరమణ, అధికారులతో జరిగిన స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ లో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్స్, పాల్గొని, కొత్తగూడెం ఏరియాలో ఉన్న సమస్యలపై వారు సుదీర్ఘంగా చర్చించిన ముఖ్య అంశాలు ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీలోని అంశాలు, గతంలో స్ట్రక్చర్ కమిటీ లో పెట్టినటువంటి కొన్ని అంశాలను పూర్తి చేయడం జరిగింది, మిగతావి కూడా పరిష్కరించే విధంగా చూడాలని, జీఎం ఆఫీస్ నందు ఫీడర్ క్యాంటీన్ ను త్వరగా ఏర్పాటు చేయాలని రామవరం సింగరేణి డిస్పెన్సరీ నందు కోతుల బెడద ఎక్కువ ఉన్నందున డిస్పెన్సరీ చుట్టూ మెష్ ఏర్పాటు చేయాలి, ఆర్.సి.హెచ్.పి, లో ఉన్న కార్మికులకు ప్రమోషన్స్ త్వరగా ఇచ్చే విధంగా చూడాలి, అలాగే ఏరియాలో ఉన్న ఉద్యోగులందరికీ ప్రమోషన్స్ త్వరగా వచ్చే విధంగా చూడాలి,ఎస్.!!.పి.సి, సివిల్, మరియు ఏరియా వర్క్ షాప్, డిపార్ట్మెంట్స్ ఉద్యోగులందరికీ ఎన్1 తీసివేసి అన్ని స్లైడులు కల్పించే విధంగా చూడాలి,రుద్రంపూర్ డిస్పెన్సరీ నందు సెకండ్ షిఫ్ట్ నందు నర్స్ ఏర్పాటు చేయాలి, గతంలో ఉండేవారు, అలాగే సెకండ్ మరియు నైట్ షిఫ్టులో సెక్యూరిటీ గార్డును త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమస్యలపై జి.ఎం సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పీవీకె 5 గని మేనేజర్ రవికిరణ్ ను కలసిన రజాక్

రుద్రంపూర్, ఆగస్టు 27 ప్రభాతవార్త:



పీవీకే 5 కార్మిక సమస్యలపై గని మేనేజర్ రవికిరణ్ ను కలసిన ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్,పిట్ సెక్రటరీ చిలకల రాజయ్యలు మేనేజర్ ను కలసి ఈ క్రింది సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగినది. గనిలో పని ప్రదేశాలలో వెంటిలేషన్ సమస్యను త్వరగా పరిష్కరించాలని, కార్మికుల సేఫ్టీ విషయంలో తగిన జాగ్రతలు తీసుకోవాలని, వర్కర్స్ షెడ్ లలో సరిపోను ఫాన్స్, లైట్స్, ఏర్పాటు చేయాలని, మైన్ పరిసరాల్లో పిచ్చి మొక్కలను కట్ చేయించాలని తదితర.సమస్యలను మేనేజర్ దృష్టికి తీసుకోవడం జరిగినది.మేనేజర్ సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగినది.




## నేడు సర్ నోటీస్ హియరింగ్

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త:



స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 156 వ పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి జారీ చేసిన ఎసఐఆర్ నోటీసులపై నేడు నోటీస్ హియరింగ్ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దిలీప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఓ ఆయన మాట్లాడుతూ ఎసఐఆర్ నోటీసులు అందుకున్న సంబంధిత ఓటర్లు తమ అభ్యంతరాలు, వివరణలు సమర్పించేందుకు అవసరమైన ఆధారాలు, సంబంధిత పత్రాలతో హాజరు కావాలని అన్నారు. నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ నిర్ణీత తేదీన మున్సిపల్ కార్యాలయానికి వచ్చి తమ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన పత్రాలను సమర్పించాలని అధికారులకు సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా ఎసఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల మేరకు నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న వారు నోటీస్ హియరింగ్‌ను సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా హాజరై తమ అభ్యంతరాలు, వివరణలను సంబంధిత పత్రాలతో సమర్పించాలని కమిషనర్ పేర్కొన్నారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

దమ్మపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త:



ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం అర్జున్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ పేదలకు ఇంటి జాగా, ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు రేషన్ కార్డులు మంజూరు చేయటంలో తగిన శ్రద్ధ పెట్టడం లేదన్నారు. ఏ పల్లెకు వెళ్లిన నివాస స్థలాల సమస్యలు, విద్య వైద్య సమస్యలు పరిష్కరించాలని ప్రజలు మొత్తుకుంటున్నారని ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. పాలకులు మారుతున్నారే తప్ప ప్రజల మౌలిక సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని అన్నారు. పేదలకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వాలని ఈనెల 31న తహసిల్దార్ కార్యాలయాలు ముందు ఆందోళనలను విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు నాయకులు మురహరి రఘు, మంగ, అంజలి, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందజేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గంలో వైద్య చికిత్సల కోసం ఆర్థిక సహాయం కోసం బాధితుల నుంచి సేకరించిన 78 ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయంలో సంబంధిత ప్రతినిధికి ఎమ్మెల్యే జారె అందజేశారు. ఖరీదైన వైద్య చికిత్సలు చేయించుకోవాల్సి వచ్చినప్పుడు కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకుని అర్హులైన బాధితులకు ప్రభుత్వ సహాయం అందేలా సీఎంఆర్ఎఫ్ ద్వారా దరఖాస్తులు ప్రతిరోజు స్వీకరించి ఆన్లైన్ ప్రక్రియను పూర్తిచేసే కార్యక్రమం క్యాంపు కార్యాలయంలో నిరంతరం కొనసాగుతోంది. ఈ క్రమంలో నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేవలం స్థానికంగా పరిష్కరించడానికే పరిమితం కాకుండా అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వ కార్యాలయాల దృష్టికి స్వయంగా తీసుకెళ్లి పరిష్కారం లభించేలా కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు చేరేలా తనవంతు బాధ్యతను నెరవేర్చుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# గిరిజన క్రీడల ప్రారంభం



**ఏన్కూరు,ఆగస్టు 27, ప్రభాతవార్త**

:జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులు..ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను బస్వాపురం గిరిజన బాలికల పాఠశాలలో డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఫిరంగి ప్రారంభించారు.అనంతరం జిల్లా క్రీడా అధికారి ఎన్.శంక ర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఫిరంగి మాట్లాడుతూ..ఐ టిడిఏ భద్రాచలం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులు ఉపాధ్యాయులకు క్రీడా పోటీ లు నిర్వహించి ఉపాధ్యాయుల్లోని క్రీడా నైపుణ్యాలను విద్యార్థులకు అందించడానికి పోటీలు దోహదం చేస్తాయని ఆయన తెలిపారు.ఐటీడీఏ స్థాయిలో కిన్నెరసాని క్రీడా పాఠశాలలో 29..30 తేదీలు జరగనున్నట్లు ఆయన తెలిపా రు.క్రీడల్లో మంచి ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులకు నగదు ప్రోత్సాహకాలు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ ఐఏఎస్ ద్వారా అందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ క్రీడల్లో జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యా యులు..ఉద్యోగులు మొత్తం 60 మంది పాల్గొన్నారు.వాలీబాల్.. క్రికెట్..షటిల్.. క్యారమ్స్..చెస్..షార్ట్పిట్..విభాగా ల్లో పోటీలు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో వైరా ఖమ్మం ఏటీడీఓ పి.రమేష్,ఖమ్మం ఏసీఎంఓ ఎల్.రాములు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,పీడీలు వి. ప్రసాద్, బి.నెహ్రూ,బి.సక్రం,పిఈటిలు జె.రామారావు,బి.సుస్మిత, సతీష్, సీతారాం, శ్రీరామ్, శ్రీనివాస్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు డీఎస్. నాగేశ్వరరావు, బి. రాందాస్,యం.బాల్ సింగ్,బి. గోపీనాథ్,బి. భావచంద్, శంకర్, ఎస్.రమేష్,డి.సేన, శ్రీనివాసరావు,రాజేశ్వర్ రావు,సే న,చంద్రయ్య, శివ,అన్నపూర్ణ, తిరుమల,నిర్మల,తార, పాల్గొన్నారు.

# .ఆకాశానంటుతున్న..నిత్యవసర సరుకుల ధరలు..!

**ఏన్కూరు,ఆగస్టు 27, ప్రభాత వార్త:'**

'ఏమి కొనే తట్టు లేదు..ఏమి తినేతట్టు లేదు..'' అనేది ఆర్.నారాయణమూర్తి నటించి..దర్శకత్వం వహించిన "ఎర్రో డు" (1995) సినిమాలోని అత్యంత ప్రజాధారణ పొందిన ప్రసిద్ధి పాట..ఈ పాట నిత్యవసర ధరల పెరుగుదల మ రియు పేద ప్రజల కష్టాలను కళ్లకు కట్టినట్లు వివరిస్తుంది..రెక్కడితే డొక్కాడుతుందో ఏదో తెలియదు కాని..ప్రస్తుత ము మార్కెట్లో ఉన్న దారులను చూస్తే మాత్రం..రెక్కా..డొక్కా రెండో ఆడక పోవడం ఖాయముగా కనిపిస్తుంది...! తిండి తినాలంటే వస్తువులు కావాలి..ఆ వస్తువులను కొనుగోలు



చేయాలంటే డబ్బు కావాలి..అంత డబ్బు పెట్టి కొనుగోలు చేసి తినే శక్తి తనకు లేకుండా పోతుందని మధ్యతరగతి..దిగువ మధ్య తరగతి ప్రజలు లబోదిబోమం టున్నారు.రోజురోజుకు పలు రకాల నిత్యవసర సరుకులు ధరలు ఆకాశానంటుతున్నాయని..ఏం కొనేటట్టు లేదు..ఏం తినేటట్టు లేదని బాధపడుతున్నారు. చాలీచాలని సంపాదనతో పెరుగుతున్న ధరలను ఎలా తట్టుకోవాలని మ దన పడుతున్నారు. కొనబోతే కొలిమి..అన్నచందంగా తమ పరిస్థితి తయారైందని పేర్కొంటున్నారు.ప్రతిరోజు అవసరమయ్యే కూరగాయలు మొదలుకొని పప్పు దినుసులు..బియ్యం..పెట్రోల్ ధరల వరకు విపరీతంగా పెరిగిపోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ధరలకు బ్రేకులు లేకుండా పెరిగిపోతుండడంతో అనేక రకాల వస్తువుల కొనుగోలుకు తాము బ్రేకులు వేయాల్సిన పరిస్థితి దాపురించిందని చింతిస్తున్నారు.

# ప్రమాదకరంగా మారిన మాదారం పెద్ద చెరువు అలుగు బ్రిడ్జి,

## చెరువు కట్ట రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయాలి

**కారేపల్లి ప్రభాతవార్త**

మాదారం పెద్ద చెరువు అలుగు వరదలకు గండి పడటంతో రైతులకు గ్రామస్తులకు ప్రమాదకరంగా మారిన అధికారులు పట్టించుకోవడం లేదని మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ అన్నారు సింగరేణి మండలం, మాదారం గ్రామపంచాయతీ గుంపెల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మాదారం గ్రామపంచాయతీ పెద్ద చెరువు అలుగు బ్రిడ్జి తీవ్రంగా దెబ్బతిని అత్యంత ప్రమాదకరంగా మారింది. దీనితో పాటు చెరువు కట్టపై రోడ్లు కూడా పాడైపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఈ క్రమంలో దెబ్బతిన్న అలుగు బ్రిడ్జిని మరియు కట్ట రోడ్లను సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ మండల కమిటీ బృందం నేరుగా పరిశీలించింది. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్



కార్యదర్శి టి. ఝాన్సీ మాట్లాడుతూ, చెరువు అలుగు బ్రిడ్జి కూలిపోయే స్థితికి చేరుకున్నప్పటికీ, కట్ట రోడ్లు గుంటలు తేలి అధ్వానంగా మారినప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రమాదకరంగా మారిన అలుగు బ్రిడ్జికి తక్షణమే శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, లేదా ప్రత్యామ్నాయంగా కొత్త నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే, చెరువు కట్టపై ప్రయాణికుల రాకపోకల భద్రత కోసం వెంటనే డాంబర్ లేదా సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు.

స్థానిక గ్రామపంచాయతీల సర్పంచులు, సింగరేణి నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ రాందాస్ నాయక్, ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ పెద్దలు తక్షణమే స్పందించి ఈ సమస్యపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తే వర్షాకాలంలో భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

ప్రభుత్వం స్పందించి తక్షణ నిర్మాణాలు చేపట్టని పక్షంలో, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆమె తీవ్రంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సీనియర్ నాయకులు గూగుల్ తేజ నాయక్, సంయుక్త మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్.వి. రాకేష్, మండల నాయకులు పులకాని సత్తి రెడ్డి, రావుల నాగేశ్వరరావు, కోయిల శ్రీనివాస్ తదితరులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆటల పోటీలు

**వైరా టౌన్ ఆగస్టు 27 (ప్రభాత వార్త)**

స్థానిక ఎం.పి.పి.ఎస్.పాఠశాల, వైరా నందు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, వైరా ప్రాంగణంలో దివ్యాంగ బాలబాలికలకు మండల స్థాయి ఆటల పోటీలను మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ శ్రీమతి కాపా చంద్రకళ, నాలుగో వార్డ్ కౌన్సిలర్ నిమ్మ తోట శ్రావణి, వైద్యులు కాపా మురళీకృష్ణ.ప్రధానోపాధ్యాయురాలు మల్లీశ్వరి నాగబత్తిని స్వప్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. మాధవరావు, పాల్గొన్నారు, వైరా బాలికోన్నత పాఠశాల దివ్యాంగ బాల,బాలికలకు వ్యాసరచన పోటీ, వక్తృత్వ పోటీ, చిత్రలేఖనం, పాటలు, నృత్యం లతో పాటు పరుగు పందెం, మ్యూజికల్ చైర్స్, క్యారమ్స్, ఫ్రాగ్ జంప్ వంటి అంశాలలో పోటీలను నిర్వహించారు. పిల్లలకు వారి తల్లిదండ్రులకు భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ, దివ్యాంగబాలల తల్లిదండ్రులు తమ పిల్లల పరిస్థితిని చూసి ఆత్మన్యూనతాభావంతో అధైర్య పడకూడదని, వారి అభివృద్ధికి కృషి చేయాలని, ఆ పిల్లలు దైనందిక జీవితంలో ఎదుగుటకు భవిత కేంద్రం యొక్క సేవలను తప్పక వినియోగించుకోవాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలలోని ప్రతిభను వెలికి తీయాలి అని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు మాట్లాడుతూ సాధారణ పిల్లలలో లాగానే దివ్యాంగ బాలబాలికలలో కూడా ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని దానిని గుర్తించి బయటికి తీసుకురావాలని, అందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కూడా సహాయ సహకారాలను అందించాలని ,అందరూ కూడా ఆ పిల్లలకు చేయూతని ఇవ్వాలని వారు కోరారు. ఉత్సాహంగా పాల్గొన్న పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. వైరా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. మాధవరావు మాట్లాడుతూ, పిల్లలందరూ ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా ఈ ఆటల పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు.




# ముసాయిదా జాబితాలో పేర్లు లేని ఓటర్లు నమోదు చేసుకోవాలి

**కారేపల్లి ఆగస్టు 27 ప్రభాతవార్త**

సర్ ప్రక్రియలో భాగంగా ఇటీవల విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని ఓటర్లు తమ ఓటు ఉండేలా నమోదు చేసుకోవాలని గాదె పాడు గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గాదపాడు గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మ్యాపింగ్ కానీ ఓటర్లు ఎవరైనా ఉంటే కుల సర్టిఫికెట్ ఓటరుకు తల్లి లేక తండ్రి సర్టిఫికెట్ సంబంధిత బిఎల్ఓ కు ఇవ్వవలసి ఉంటుందన్నారు.గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి ఒక్క ఓటరు గ్రామపంచాయతీ ఆఫీస్ లో ముసాయిదా ఓటర్ లిస్టు ఉంచడం జరిగింది వారి యొక్క పేర్లు నమోదు చేశారా లేదా తెలుసుకోవాలన్నారు. పంచాయతీ ఆఫీసుకు వచ్చి ముసాయిదా జాబితాలో పేర్లు లేని వారు మరలా కొత్తగా ఫామ్ సిక్స్ ఫారం ఫిల్ అప్ చేసి ఓటు నమోదు చేయించుకోగలరు మరియు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఆఫీస్ వద్దకు వచ్చి వారి యొక్క ఆధార్ కార్డులు టెన్త్ సర్టిఫికెట్ రెండు పాస్ ఫోటోలు కుటుంబంలో ఒకరిది ఓటర్ ఐడి జిరాక్స్ జత చేసి ఆ యొక్క ఫారాలని బిఎల్ఓ కు సమర్పించిన ఎడల వారికి కూడా ఈ యొక్క కొత్త ఓటర్ లిస్టులో జాబితాలో పేరు చేర్చడం జరుగుతుంది. అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఎల్ వో శ్రీనివాసరావు ఉప సర్పంచ్ నన్నెబోయిన ఉపేందర్ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు అన్ని పార్టీలు సంబంధించిన ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లగూడెంలో బోనాల వేడుకలు

**కామేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో గురువారం బోనాల వేడుకలను కోలాహలంగా నిర్వహించారు.శ్రావణమాసాన్ని పురస్కరించుకుని గౌడ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు జరిపారు.మహిళలు బోనాలతో గ్రామ పుర వీధుల్లో మేళ్ల తాళాలతో డప్పు వాయిద్యాలతో ప్రదర్శన నిర్వహించి గౌడ కులదైవం అయిన కంఠమహేశ్వరుడికి పూజలు చేసి బోనాలు సమర్పించారు.మొక్కులు కూడా చెల్లించుకున్నారు.సంప్రదాయ నృత్యాలతో అలరించారు.పాడి పంటలు సమృద్ధిగా పండేందుకు వర్షాలు సమృద్ధిగా కురవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఘనంగా పండుగ వాతావరణం లో నిర్వహించిన ఈ బోనాల వేడుకలలో గౌడ కుటుంబీకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాసిత్ నగర్ లో రహదారిపై నిలిచిన నీరు..



**కామేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం బాసిత్ నగర్ లో గురువారం వర్షం కురిసింది.దీంతో ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోవడంతో గ్రామస్థులు,వాహనదారు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.నిలిచిన నీటితో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు తెలిపారు.వెంటనే నీటిని తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు.నిలిచిపోయిన రహదారి నిర్మాణ పనులను సైతం సత్వరమే పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## అధికారులు ప్రజా ప్రతినిధులు

# సమన్వయంతో పనిచేసి పథకాలు ప్రజలకు అందించండి

**మండల పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే**

**సత్తుపల్లి ఆగస్టు 27 ప్రభాత వార్త**

ఇందిరమ్మ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలోప్రజాప్రతినిధులు, అధికారులతో, సమన్వయంగావ్యవహరించి పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులతో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై పై విధంగా అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో అర్హులు గల లబ్ధిదారులకు అన్ని పథకాలు చేరే విధంగా అయ గ్రామ సర్పంచులు, ఉపసర్పంచ్లు ,ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయంగా పని చేసి అందే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో అర్హులైన నిరుపేదలైనకుటుంబాలవారికిఇందిరమ్మ ఇల్లు




ప్రతి పేదవాడికి అందే విధంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద కోరారు. ప్రజలు, రైతులకు విద్యుత్తుకు ఇబ్బందులు లేకుండా దాదాపు 30 కోట్ల రూపాయలతో గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులు సబ్ స్టేషన్ లో ట్రాన్స్ఫారాలు ఏర్పాటు చేశారని ఆ శాఖ సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. అదేవిధంగా మండలంలో విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, రెవిన్యూ, అటవీ, తదితర శాఖ లు అధికారులు అందిస్తున్న సేవలు గురించి ఎమ్మెల్యే కొనియాడారు. అదేవిధంగా భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మరింత కృషి చేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు. ఇకనుంచి నియోజకవర్గంలో ప్రతి 45 రోజులకు ఒకసారి ప్రతి మండలంలో ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, స్పెషలాఫీసర్, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఎంఈఓ నక్క రాజేశ్వరరావు, తాసిల్దారు పున్నం సత్యనారాయణ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని భవిరిశెట్టి సత్యవతి, అటవీ శాఖ రేంజర్ ఎల్లయ్య, పంచాయతీరాజ్ డిఇ సాయికుమార్, ఆర్ అండ్ బి, ఏ ఈ నాగేశ్వరరావు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు హాజరైన వారిలో ఉన్నారు.




## డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్ మృతి పట్ల కల్లూరు మండల ప్రజల సంతాపం

**కల్లూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త**



కల్లూరు మండలంలో డిప్యూటీ తహశీల్దార్ గా పనిచేసి అనతి కాలంలోనే తహశీల్దార్ గా ప్రమోషన్ పొంది కల్లూరు మండల ప్రజలకు, రైతులకు సేవలందించిన బోద మంగీలాల్ అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందారు. ప్రస్తుతం వికారాబాద్ డిప్యూటీ కలెక్టర్ గా మంగీలాల్ విధులు నిర్వహిస్తున్నారు. మంగీలాల్ మృతి పట్ల కల్లూరు మండల ప్రజలు, రైతులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నేడు ఖమ్మం నగరంలోని ఈనాడు ఆఫీస్ వద్ద గల బ్లూ సి విల్లాస్ లో వారి నివాసంలో ఆయన పార్థివ దేహాన్ని అందుబాటులో ఉంచుతున్నట్లు అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సర్ ప్రోగ్రాం రెండో దశ పై అవగాహన

**హాజరైన ఎమ్మెల్యే**

**సత్తుపల్లి ఆగస్టు 27 ప్రభాతవార్త**



కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సర్ ప్రోగ్రాం మొదటి దశ సత్తుపల్లి మున్సిపాలిటీలో బిఎల్వోలు 94 శాతం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేసే పని చేశారని ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద అన్నారు. పట్టణంలోని యుపిఎస్ స్కూల్లో గురువారం సర్ రెండో దశ కార్యక్రమం పై మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులకి సంబంధించిన బిఎల్వోలు, బిఎల్ఏలు కు అవగాహన కల్పించి సలహాలు సూచనలను ఎమ్మెల్యేవారికివివరించారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ఓటర్ల జాబితాను సక్రమంగా నిర్వహించిన బిఎల్ఓ లకు, ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే సర్ రెండో దశ కార్యక్రమం కూడా



బిఎల్వోలు సమర్థవంతంగా పనిచేసే పేరు తెచ్చుకోవాలని వారిని కోరారు. ఓటర్లు ఎవరో కూడా మిస్ కాకుండా అందరినీ జాబితాలో ఉండే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా బి ఎల్ వో లు, బిఎల్ ఏ లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్ పాషా, మున్సిపల్ కమిషనర్ కె నరసింహం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదే చెన్నారావు, పలువురుకౌన్సిలర్స్, తదితరులు హాజరయ్యారు.

## కొత్తపేట సెక్షన్లో మెరుగైన విద్యుత్ సరఫరాకు అధికారులు చేపట్టిన చర్యలు

**బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు27:**

బయ్యారం మండలంలోని కొత్తపేట సెక్షన్కు జూలై నెలలో రఫీఉద్దీన్ ఏఈగా బాధ్యతలు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుండి మండలంలోని విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాలను ముందుగానే గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఏఈ తెలిపారు. ఈ సందర్భంగా రఫీ ఉద్దీన్ మాట్లాడుతూ ముఖ్యంగా మహబూబాబాద్ నుండి బయ్యారం సబ్స్టేషన్కు వచ్చే 33/11 కేవీ గుండ్రాతిమడుగు ఫీడర్పై ఉన్న చెట్ల కొమ్మల వల్ల ఏర్పడే అంతరాయాలను గుర్తించి,సిబ్బంది సహకారంతో వాటిని తొలగించడం జరిగిందన్నారు. అదేవిధంగా బయ్యారంలో రామాలయం సమీపంలోని ట్రాన్స్ఫార్మర్పై ఉన్న ఓవర్లోడ్ సమస్యను గుర్తించి,ఆ లోడ్ను బొడ్రాయి సమీపంలోని డీటీఆర్కు డైవర్ట్ చేసి లోడ్ను బ్యాలెన్స్ చేయడం ద్వారా ఓవర్లోడ్ సమస్యకు పరిష్కారం చూపమన్నారు.అలాగే కొత్తపేట సబ్స్టేషన్కు వచ్చే దోర్నకల్ 33కేవీ లైన్లోని అంతరాయాలను గుర్తించి, వాటిని సరిచేయడం ద్వారా కొత్తపేట సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయాలను తగ్గించడం జరిగిందన్నారు. ఓవర్లోడ్కు గురవుతున్న డీటీఆర్ లను గుర్తించి, అవసరమైన చోట అదనపు డీటీఆర్ లను ఏర్పాటు చేయడం ద్వారా అన్ని గ్రామాలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే దిశగా చర్యలు కొనసాగిస్తున్నారు. డిఈ సూచనల మేరకు,ఏడీఈ పర్యవేక్షణలో ఇప్పటివరకు 93 లీనెడ్ పోల్స్ సరిచేయడం,86 లూస్ లైన్ సమస్యలను పరిష్కరించడం,166 స్పేసర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమాలన్ని సబ్ ఇంజనీర్ సందీప్,స్టాఫ్ సహకారంతో నిర్వహించినట్లు ఏఈ తెలిపారు.మున్ముందు కొత్తపేట సెక్షన్ పరిధిలో ఏవైనా విద్యుత్ సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే వాటిని గుర్తించి,త్వరితగతిన పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తామని ఏఈ తెలిపారు.

## బయ్యారంలో ఎస్ఐఆర్ ఫేజ్ 2 గ్రామసభ విజయవంతం

**బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు27:**

బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్ ప్రత్యేక ఓటర్ సవరణ సర్ ఫేజ్ 2 గ్రామసభ విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమక్షంలో ఓటర్ జాబితాను ప్రదర్శించి,ఓటర్ల వివరాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో ఉండేలా ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలను పరిశీలించడం జరిగిందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా,డిప్యూటి తహసీల్దార్ సునీల్,పంచాయతీ సెక్రటరీ రాంబాబు,బయ్యారం మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య,మాజీ బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,తాటి జనార్దన్,రంజిత్,వార్డు సభ్యురాలు ఎట్టి శరీత,బిఎల్ఓలు,ప్రజాప్రతినిధులు,తదితరులు,పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటలపై తెగుళ్ల భారం

**కల్లూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త**



కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఖరీఫ్ పంటలపై తెగుళ్ల భారంతో రైతులు దిగాలు పడుతున్నారు. కల్లూరు మండల పరిధి లోని వరి 19 వేల ఎకరాలు ,పత్తి 3500 ఎకరాలు ,మిర్చి 800 ఎకరాలు, ఆయిల్ ఫామ్ షుగర్ పలు రకాల పంటలు మండలంలో ఖరీఫ్లో కొనసాగిస్తున్నారు. వందలాది ఎకరాలపై చీడపీడల ప్రభావం ఉండటంతో రైతులు నిరుత్సాహంతో ఉన్నారు .ఏ విధమైన మందులు కొట్టిన తగ్గకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం ప్రారంభమైంది. ఈ విధంగా ఎకరాకు 25000 నగదు పెట్టుబడి పెట్టగా అదేవిధంగా పత్తికి మిర్చికి పెట్టుబడి పెట్టడంతో అప్పుడే తెగుళ్ల భారం పంటలపై పడటం వల్ల రైతులకు ఖరీఫ్ లో ఆర్థిక భారం ఎక్కువైంది. మండల పరిధిలోని చిన్న కోరుకొండి , తెలగవరం, మరల పాడు, వెన్నవల్లి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, యజ్ఞ నారాయణపురం, బత్తులపల్లి ,లింగాల, చంద్రుపట్ల ,పేరు వంచ, ముచ్చవరం, తదితర గ్రామాలలో పలు రకాల పంటలను కొనసాగిస్తుండగా చీడపీడలు దాడి చేయడంతో పంటలు దిగుబడి సాగే పరిస్థితి కొనసాగడం లేదని కొనసాగే పరిస్థితి కనపడటం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరిలో దోమకాటు, ఉల్లికాడ ,ఆకు పచ్చ పురుగు ,పత్తిలో రసం పీల్చే పురుగులు, ఉండటంతో ఏ మందు స్ప్రే చేసిన చీడ పీడ లు తొలగడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .ఈ విషయమై వ్యవసాయ శాఖ అధికారులు పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన కూడా ఫలితం లేకుండా పోతుందని రైతులు పేర్కొంటున్నారు. పంటలపై తెగుళ్ల భారంతో రైతుల ఆర్థిక పరిస్థితి భారంగా మారిందని పేర్కొంటున్నారు. ఎల్ నీ నో ప్రభావంతో క్రిమిసంహారక మందులు అనుకూలమైన సమయంలో స్ప్రే చేసిన కూడా చీడపీడలు తగ్గడం లేదని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# ఏఐ విద్య కోసం మరో ఐదు పాఠశాలలు ఎంపిక

నేలకొండపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త: ఏఐ విద్య కోసం గాను నేలకొండపల్లి మండలం నందు మరో ఐదు ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసినట్లు నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.వలపతిరావు తెలిపారు. గురువారం నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల నందు ఏఐ విద్య పై ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బి.వలపతిరావు మాట్లాడుతూ మండలంలో గతంలో ఒక్క సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే ఏఐ విద్య ఉన్నట్లు చెప్పారు. రెండో దశలో పైనంపల్లి, చెరువుమాదారం, రాయగూడెం, నేలకొండపల్లి, రాజేశ్వరపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఆయా పాఠశాల లకు నాలుగు



కంప్యూటర్లు చొప్పున ఇతర మెటీరియల్ ను కూడ అందించినట్లు చెప్పారు. ఏఐ విద్య పై మరింత అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ఏఐ విద్యతో మరింత బలోపేతం కానున్నట్లు తెలిపారు. త్వరలోనే ఐదు పాఠశాలలో ఏఐ తరగతులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. చెరువుమాధారం ప్రభుత్వ వసతిగృహంను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వంట గదులను పరిశీలించారు. బియ్యం, నిత్యవసర సరుకుల నాణ్యతను పరిశీలించారు. అలాగే, కోనాయిగూడెం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు లలిత కుమారి పై గ్రామస్తులు, పేరెంట్స్ ప్రజావాణి లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం నేలకొండపల్లి యంఈఓ బి.వలపతిరావు విచారణ చేపట్టారు. పాఠశాల ను తనిఖీ చేశారు. ఉపాధ్యాయురాలిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయురాలి పై వచ్చిన ఆరోపణల పై లిఖితపూర్వకంగా సంజాయిషి ఇవ్వాలని కోరటంతో ఫిర్యాదులో ఉన్న అంశాల పై యంఈఓ కు లిఖిత పూర్వకంగా అందించారు. ఈ సంజాయిషి ని డీఈఓ కు అందించనున్నట్లు యంఈఓ బి.వలపతిరావు తెలిపారు.




## పలువురిని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నేలకొండపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం నేలకొండపల్లి మండలంలో పర్యటించారు. ఇటీవల నేలకొండపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న లక్కం శ్రీను, లక్కం సంతోష్ లను ఆయన పరామర్శించారు. వారి ఆరోగ్యం పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అదే విధంగా నేలకొండపల్లి, నాచేపల్లి గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, బోయిన వేణు, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, కడియాల నరేష్, ఇరగదిండ్ల నాగరాజు, ముండ్రా నాగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.

### .. జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్



కొత్తగూడెం, ఆగస్టు 27 ప్రభాతవార్త: జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను గురువారం ఆదేశించారు. జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నివారణ కమిటీ సమావేశం లో మాట్లాడుతూ… మాదకద్రవ్యాల వినియోగంతో వ్యక్తుల జీవితాలుదుర్భరమ వుతాయని, ముఖ్యంగా యువత వీటి బారిన పడకుండా ముందస్తు అవగాహన కల్పించడం అత్యంత అవసరమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు, యువత, కార్మికులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్మి కులు పనిచేసే ప్రాంతాల్లో గంజాయి సరఫరాపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణా వంటి చర్యలను తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సంబంధిత శాఖలన్నీ ప్రణాళికబద్ధంగా సమన్వయంతో పనిచేస్తూ నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గత సమావేశం నుండి ప్రస్తుత సమావేశం వరకు నమోదైన కేసులు, వాటి పురోగతి, మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా చర్చించారు.ఆర్టీసీ ద్వారా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆర్టీసీ కండక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, అనుమానాస్పద వస్తువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు, డిఎస్పీ వెంకన్న బాబు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ నాగరాజు మృతి

కామేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త: ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీరామ్ నాగరాజు (32) గురువారం మృతి చెం దారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతూ చికిత్స పొందుతునాగరాజు మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు.నాగరాజు మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.నాగరాజు మృతి తీరని లోటు అని వారి సేవలు మరువలేనివని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.కాగా నాగరాజు అంత్యక్రియలు వారి స్వగ్రామమైన దాచాపురంలో కుటుంబీకులు,బంధువులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు.

## లావుడియా రవి మృతి తీరని లోటు

కామేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త: కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెంది న కాంగ్రెస్ నాయకులు లావుడియా రవి మృతి తీరని లోటు అని, వారి సేవలు మరువలేనివని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గింజల నరసిం హారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ అన్నారు.గురువారం నిర్వహించిన రవి దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని రవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.అధైర్య పడద్దని అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మద్దినేని రమేష్ బాబు,మార్కెట్ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, కొత్త లింగాల సర్పంచ్ ఇట్ల శ్రీను,కొత్త లింగాల గ్రామ కమిటీ, గోవింద్రాల సర్పంచ్ బానోత్ కమలా దేవయ్య, ఉపసర్పంచ్ ఆలోత్ తారా శివ, కొమ్మినేపల్లి సర్పంచ్ ధరావత్ అనురాధ, మాజీ సర్పంచ్ అజ్మీర రామదాసు నాయక్, చామంతుల విశ్వనాథం, యువజన కాంగ్రెస్ మండల నాయకులు ఏనుటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి ఇబ్బందులకు గురిచేయొద్దు..

కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 27 ప్రభాతవార్త: ప్రజల ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి, అనంతరం అధిక మొత్తాలను వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేసే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి, రుణాలు చెల్లించలేని పరిస్థితుల్లో ప్రజలను బెదిరించడం, వేధింపులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడే వ్యక్తులపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. ప్రజలు తమ ఆర్థిక అవసరాల కోసం ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రుణం తీసుకునే ముందు వడ్డీ, తిరిగి చెల్లింపు విధానం తదితర వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువతను ప్రలోభాలకు గురిచేసి, వారి నుంచి డబ్బులు వసూలు చేసే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ముందస్తుగా డబ్బులు వసూలు చేసే వ్యక్తుల మాటలు నమ్మవద్దని, ఉద్యోగాల కోసం ఎటువంటి ముందస్తు చెల్లింపులు చేయవద్దని తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను సంబంధిత సంస్థల అధికారిక మార్గాల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించారు. ఉద్యోగాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాల పేరుతో వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. అక్రమంగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు, ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేస్తున్న వ్యక్తుల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణ గ్రామ సభలు

నేలకొండపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త: నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ గ్రామ సభలు నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామ సభలను చేపట్టారు. పంచాయతీ కార్యాలయాలలో నిర్వహించిన గ్రామ సభలకు పంచాయతీ కార్యదర్శులు అధ్యక్షత వహించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వారీగా బూత్ లెవల్ ఆఫీసర్స్ పంచాయతీ ఓటర్ల జాబితా ను చదివి వినిపించారు. అప్పలనరసింహాపురం, చెరువుమాధారం, నాచేపల్లి తదితర గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించారు. ఓటర్లు పలు సందేహాలను బీఎల్ వో లను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామ సభలను నేలకొండపల్లి మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ఆలస్యం మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడండి..

కూసుమంచి, ఆగస్టు 27(ప్రభాతవార్త ) :



మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను, ప్రభుత్వ కుంటలను, ఆక్రమించుకున్నారని, రెవిన్యూ అధికారులు తక్షణమే ప్రభుత్వ భూములను సర్వే చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ.. సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి కర్ణబాబు, సిపిఎం నాయకులు గురువారం తహసిల్దార్ సైదులు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కర్ణబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను, కుంటలను ఆక్రమించుకుంటే భవిష్యత్ తరాలకు భవిష్యత్తు అవసరాలకు ప్రభుత్వ భూములు కరువవుతాయని తద్వారా అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను సర్వే చేసి ఆక్రమణదారుల నుంచి విడిపించాలని సూచించారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గద్దం మురళి, సింగం సోమయ్య, సింగం కృష్ణంరాజు, ఎస్ కె ఖాసీ, తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**రోడ్లు, విద్యుత్ దీపాలు, త్రాగునీరు, పారిశుద్ధం, పౌర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**పన్నుల వసూళ్లు 100శాతం పూర్తి చేయాలి**

**పురపాలకం లో స్వంత ఆదాయం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**వైరా పట్టణ అభివృద్ధి, పారిశుద్ధం, పురపాలక ఆర్థిక స్థితిగతులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



వైరా టౌన్ ఆగస్టు 27 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధం, రోడ్లు, విద్యుత్, త్రాగునీరు, పౌర సేవల మెరుగుదలకు ప్రత్యేక చొరవ చూపాలని, పట్టణంలో ప్రజలకు మౌళిక వసతులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, వైరా పురపాలక కార్యాలయంలో పట్టణ అభివృద్ధి, పారిశుద్ధం, పురపాలక ఆర్థిక స్థితిగతులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. వైరా మున్సిపాలిటీ కి మంజూరు చేసిన అభివృద్ధి పనులు, పురోగతి, డంపింగ్ యాడ్, రోజు వారి తడి, పొడి చెత్త సేకరణ, పన్నుల వసూళ్ల వివరాలు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ఆర్థిక సం ఘం నిధులు, డిఎంఎఫ్టీ నిధులు, నియోజకవర్గ అభివృద్ధి నిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా చేపట్టిన పనుల వివరాలు, వాటి స్థితిగతులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, వైరా పురపాలకంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణంలో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్లు, బీటీ రోడ్లు, స్టోర్మ్ వాటర్ డ్రైయిన్స్ సంపూర్ణ వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో ప్రాధాన్యత క్రమంలో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. చిన్న మున్సిపాలిటీలకు ప్రారంభ దశలో కొన్ని సమస్యలు సహజంగానే ఉంటాయని, ముఖ్యంగా డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. మున్సిపాలిటీ స్థిరమైన అభివృద్ధి దిశగా పయనిం చేందుకు కొంత సమయం పడుతుందని, సొంత ఆదా యం కోసం ఇంటి పన్నులు, బకాయి పన్నులను లక్ష ్యం మేరకు 100!! శాతం పూర్తి స్థాయిలో వసూలు చేయాలన్నారు.



రానున్న సంవత్సరాల్లో ప్రణాళికా బద్ధంగా నిధులు సమకూర్చుకుని పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో కనీసం రూ.150 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళిక రూపొం దించు కోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరయ్యే అవకాశం ఉన్నప్ప టికీ, ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే పనులకు ప్రాధాన్యతనిస్తూ నిధులను సమర్థవంతంగా వినియోగిం చాలని అన్నారు. ప్రజలకు స్పష్టంగా కనిపించే అభివృద్ధి పనులను చేపట్టడం ద్వారా పట్టణ రూపురేఖలు మారడంతో పాటు, ప్రజల్లో మున్సిపా లిటీపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులతో పోలిస్తే మున్సిపాలిటీ పరిధిలో చేపట్టే పనులు ప్రజలకు త్వరగా కనిపిస్తా యని, పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిం చారు. వైరా పట్టణంలో వాణిజ్య కార్యకలాపాలకు మంచి అవకాశాలు ఉన్నందున, షాపింగ్ కాంప్లెక్స్ లు, వాణిజ్య సముదాయాలు తదితర ఆదాయ వనరులను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. వాణిజ్య ఆస్తులను సక్రమంగా నిర్వహిస్తూ, వాటికి తగిన అద్దె రేట్లను నిర్ణయించి, క్రమం తప్పకుండా అద్దెలు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీకి సొంత ఆదాయ వనరులు పెంచుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆ ఆదాయాన్ని తిరిగి పట్టణ అభివృద్ధికి వినియోగించేలా ప్రణాళిక రూపొందించ ుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ ఆదాయం పెరిగితే ప్రజలకు మరిన్ని మౌళిక వసతులు, పౌర సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వాటికి ప్రాధాన్యత ఇవ్వడం, మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగిం చడం, చేపట్టిన పనులను నాణ్యతతో త్వరి తగతిన పూర్తి చేయడం ద్వారా వైరా మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దాలని అధికా రులకు కలెక్టర్ ఆదేశించారు. వైరా పట్టణ ంలో పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళిక ప్రకారం మెరుగుపర్చాలని అన్నారు. ప్రతి రోజూ ఉదయం వార్డ్ అధికారులు, శానిటే షన్ సూపర్ వైజర్ లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించాలని, ప్రతి రోజూ రోడ్లను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, డ్రైనేజీలను క్లీన్ చేయాలని, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం వైరా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని డంపింగ్ యార్డ్ స్థలాన్ని, నిరుపయో గంగా ఉన్న మత్స్యశాఖ భవనాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, వైరా మున్సిపల్ కమీషనర్ రామచంద్ర రావు, తహసీల్దారు సురేష్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భోపాల్ మ్యూజియం తరహాలో

# భద్రాచలం గిరిజన మ్యూజియం

**గిరిజన సంస్కృతి, కళా వైభవాన్ని ప్రతిబింబించేలా ఆధునిక హంగులతో తీర్చిదిద్దుతాం**

**ఐటీడీఏ పీవో బి.రాహుల్**



భద్రాచలం, ఆగస్టు 27,( ప్రభాతవార్త)

మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లోని ఇందిరా గాంధీ రాష్ట్రీయ మానవ సంగ్రహాలయ నేషనల్ ట్రైబల్ మ్యూజియం తరహాలో భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను పూర్తిస్థాయి ఆధునిక హంగులతో అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. గురువారం భోపాల్‌లోని నేషనల్ ట్రైబల్ మ్యూజియంను ఐటీడీఏ యూనిట్ అధికారులతో కలిసి పీవో బి.రాహుల్ సందర్శించారు. మ్యూజియంలోని గిరిజన సంస్కృతి, సంప్ర దాయాలకు సంబంధించిన పెయింటింగ్‌లు, కళాఖండాలు, వివిధ వస్తువులు, తాత్కాలికంగా తడకలతో నిర్మించిన గిరిజన గృహాలు, కలపతో రూపొందించిన కళాకృతులను ఆయన పరిశీలించారు. మ్యూజియం ప్రత్యేకతలు, వాటి రూపకల్పన, నిర్వ హణకు సంబంధించిన వివరాలను నేషనల్ ట్రైబల్ మ్యూజియం డైరెక్టర్ ప్రొఫెసర్ అమితాబ్ పాండే ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ భోపాల్ నేషనల్ ట్రైబల్ మ్యూజియంలో పొందుపరిచిన గిరిజన కళాఖం డాలు, పెయింటింగ్‌లు, సంప్రదాయ గృహ నిర్మాణాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయని అన్నారు. మ్యూజియం వెలుపల పర్యాటకులను ఆకట్టుకునేలా ఏర్పాటు చేసిన పర్వత ఆకృతి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందన్నారు. అదే తరహాలో భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదా యాలు, జీవన విధానాన్ని ప్రతిబింబించే అరుదైన కళాఖండాలను కొత్తగా సేకరించి, సమగ్ర డిజైన్‌తో మ్యూజియంను తీర్చిదిద్దు తామని చెప్పారు. భద్రాచలం వచ్చే పర్యాటకులకు గిరిజన సంస్కృతి, కళా వైభవాన్ని పరిచయం చేసేలా మ్యూజియంను ఆకర్షణీయంగా రూపొందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం కాఫీ బుక్‌ను ప్రొఫెసర్ అమితాబ్ పాండేకు పీవో బి.రాహుల్ అందజేశారు. భద్రాచలం ప్రాంత గిరిజన సంస్క ృతి, సంప్రదాయాలకు సంబంధించిన పలు అంశాలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏపీవో పవర్ వేణు, ఏవో సున్నం రాంబాబు, మ్యూజియం ఇన్‌చార్జి వీరాస్వామి, భోపాల్ నేషనల్ ట్రైబల్ మ్యూజియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక మెరిట్ జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ

**28 నుంచి 31 వరకు అవకాశం - ఐటీడీఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం, ఆగస్టు 27(ప్రభాతవార్త)



ఖమ్మం రీజియన్ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన బోధన సిబ్బంది (పార్ట్‌టైమ్ ఫ్యాకల్టీ) నియామకానికి సంబంధించి తాత్కాలిక మెరిట్ జాబితాలను విడుదల చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, వారు దరఖాస్తు సమయంలో సమర్పించిన వివరాలు, అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా ప్రొవిజనల్ మెరిట్ జాబితాలను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. సంబంధిత పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మెరిట్ జాబితాలను పరిశీలించి, తమ పేరు, విద్యార్హతలు, మెరిట్, టెట్ లేదా ఇతర సంబంధిత వివరాల్లో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే తగిన ఆధారాలతో సమర్పించాలని సూచించారు. అభ్యంతరాలను ఆగస్టు 28 నుంచి 31వ తేదీ వరకు కార్యాలయ పనిదినాల్లో భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం (గురుకులం)లో నేరుగా సమర్పించాలని తెలిపారు. అభ్యంతరాలతో పాటు సంబంధిత ధ్రువపత్రాల నకళ్లను తప్పనిసరిగా జతపరచాలని, గడువు ముగిసిన అనంతరం అందే అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. అందిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం అర్హతలు, నియామక నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 994972329 నంబర్‌కు సంప్రదించాలని ఐటీడీఏ పీవో బి.రాహుల్ కోరారు.